జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
Sneha TV టీవీ లలో
పనిచేయుటకు సబ్ ఎడిటర్స్, కోఆర్డినేటర్స్,
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, యాంకర్స్,
ఆకర్షణీయమైన జీతం కలదు
అనుభవం గల వారు, ఆసక్తి గలవారు
సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
7660027683

సంపుటి 5 సంచిక 207 | హైదరాబాద్, మే 19 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# జలజగడాలకు... ఫుల్ స్టాప్ ఎప్పుడు..?

భారతదేశంలోని అత్యంత పొడవైన నదులలో కృష్ణా నది మూడవది. దక్షిణ భారతదేశంలో రెండో పెద్ద నది. నీటి ప్రవాహం సెకనుకు 2213 వి.మా. నీటి ప్రవాహంపరంగా దేశంలో నాలుగవ పెద్ద నది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా 1,400 కి. మీ. ప్రయాణించి హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. మొత్తం పరీవాహక ప్రాంతం 2,56,000 చ.కి.మీ. ఇందులో నాలుగు పరీవాహక రాష్ట్రాల వాటా మహారాష్ట్ర: 26.8%, కర్ణాటక: 43.8%, తెలంగాణ : 20.0%,ఆంధ్రప్రదేశ్ : 9.4%.గా ఉంది.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు నుంచి కూడ కృష్ణా, గోదావరి జలాల పంపిణీపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి, ఇందులో ప్రధానంగా కృష్ణా నదీ జలాల వివాదాలు ఇప్పటికీ కూడ ఒక కొలిక్కి రాలేకపోగా, మరింతగా ముదురుతున్నాయి, మొదటి నుంచి కృష్ణా జలాలను తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తూనే ఉంది. వాటిని అడ్డుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రిత్వ శాఖకు పది సార్లు ఫిర్యాదు చేసింది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర షెఖవత్‌ను కలిసినప్పటికీ ఫలితము లేదు, బోర్డులు, నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదుఅంతర్జాతీయ నదీ నియమాలలోని ఒక సూత్రం ప్రకారం ముందు నుంచి వాడుకుంటున్న వారికి మొదటి హక్కు ఇవ్వాలి. దాన్నే 'ఫస్ట్ ఇన్ యూజ్, ఫస్ట్ ఇన్ రైట్' అంటారు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా నీళు కర్ణాటక కంటే ఎక్కువగానే వచ్చాయి. సహజ నదీ సూత్రాల ప్రకారం, కృష్ణా నది, దాని ఉప నదులు ఎక్కువగా ప్రవహించే కర్ణాటకకే సహజంగా ఎక్కువ నీటి కేటాయింపులు జరగాలి. కానీ 'ఫస్ట్ ఇన్ యూజ్...' సూత్రం ప్రకారం తమకు పూర్తి కేటాయింపులు ఇవ్వాలని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ వాదించి సాధించుకుంది, ఈ రకమైన తతంగం మొదటి నుంచి నేటి వరకు జరుగుతూనే ఉంది. ఇది సహజ సూత్రాలకు విరుద్ధమని తెలంగాణ వాదిస్తున్నది.సహజ జల సూత్రాలలో బేసిన్ నిబంధన ప్రామాణికంగా తీసుకుంటే తెలంగాణకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. మొదటి వినియోగదారు నిబంధన ప్రామాణికంగా తీసుకుంటే కోస్తాకు, రాయలసీమకు భారీ మేలు జరుగుతోంది. కాబట్టి బేసిన్ రూల్ కోసం ఇటూ తెలంగాణ, ఫస్ట్ యూజర్ రూల్ కోసం అటు ఆంధ్రప్రదేశ్ పోటాపోటీగా పట్టుబడుతున్నాయి. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. విడిపోయిన రెండు రాష్ట్రాలూ వాటి మధ్య పంపకాల సంగతి చూసుకోవాలి తప్ప, మొత్తం నది నీళ్లు తిరిగి పంపకాలు చేయడం కుదరదంటున్నాయి. ఇదే విషయాన్ని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందుకు కూడా తీసుకెళ్లాయి.మొదటి నుంచి అసలే కృష్ణా బేసిన్‌లో ఏ మాత్రంలేని కృష్ణా డెల్టా ఆయకట్టు,(మిగతా 2లో..)

# టీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థులు ఖరారు


## సీఎం కేసీఆర్‌ను కలిసిన టీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థులు.. బీ ఫారాలు అందజేత



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను టీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థులు బుధవారం సాయంత్రం కలిశారు. టీఆర్ఎస్ అభ్యర్థులుగా నమస్తే తెలంగాణ దినపత్రిక ఎండీ దీవకొండ దామోదర్ రావు, హెటిరో అధిపతి డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, గాయత్రి గ్రానైట్ సంస్థ అధిపతి వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి) పేర్లను కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేసీఆర్‌కు వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ ముగ్గురికి సీఎం కేసీఆర్ బీ ఫారాలను అందజేశారు.బండా ప్రకాశ్ ఎమ్మెల్సీగా ఎన్నికవడంతో.. ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఇక ధర్మపురి శ్రీనివాస్, కెప్టెన్ లక్ష్మీకాంతరావు పదవీ కాలం ముగియడంతో మరో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతో మూడు స్థానాలకు అభ్యర్థుల పేర్లను కేసీఆర్ ప్రకటించారు. టీఆర్ఎస్ పార్టీకి తగినంత సంఖ్యా బలం ఉండటంతో ఈ మూడు రాజ్యసభ సీట్లు అధికార పార్టీకే దక్కనున్నాయి. బండ ప్రకాశ్ రాజీనామాతో అయిన సీటుకు రేపటిలోగా, మిగతా రెండు సీట్లకు ఈ నెల 24లోపు నామినేషన్ వేయాలి.

# 26న హైదరాబాద్‌కు ప్రధాని మోదీ

## ఐఎస్‌బీ వార్షికోత్సవానికి హాజరు



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి:భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 26న హైదరాబాద్ రానున్నారు. ఈ సందర్భంగా సిటీలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అంతేకాకుండా రామగుండంలో ఏర్పాటు చేసిన ఎరువుల కర్మాగారాన్ని కూడా హైదరాబాద్ నుంచే మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. ఇక.. పార్టీ పరంగా కూడా మోదీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారనే సమాచారం అందుతోంది. బీజేపీ తెలంగాణ శాఖకు చెందిన కీలక నేతలతో మోదీ ప్రత్యేకంగా భేటీ అవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మోదీకి ఘన స్వాగతం పలికే దిశగా బీజేపీ తెలంగాణ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది.

# కాంగ్రెస్‌కు హార్దిక్ పటేల్ రాజీనామా



గాంధీనగర్, ప్రజాపాలన ప్రతినిధి : గుజరాత్ అసెంబ్లీకి మరి కొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాటీదార్ ఉద్యమ నేత, గుజరాత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హార్దిక్‌పటేల్ రాజీనామా చేశారు. 2019లో లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన హార్దిక్.. కొద్ది రోజులుగా పార్టీ విధానాల పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యలను సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన హార్దిక్.. ఎట్టకేలకు బుధవారం పార్టీ నుంచి పక్కకు తానే స్వయంగా ప్రకటించారు. తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ కి పంపారు. ఆ లేఖను ట్విట్టర్ లో షేర్ చేశారు."కాంగ్రెస్ పార్టీలో ఉన్న పదవితో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. నా సహచరులు గుజరాత్ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని అనుకుంటున్నాను. గుజరాత్ కోసం భవిష్యత్‌లో మరింత ఉత్తమంగా (మిగతా 2లో..)



## బ్రిటన్ మినిస్టర్ రనిల్ జయవర్ధనతో మంత్రి కేటీఆర్ భేటీ

లండన్, ప్రజాపాలన ప్రతినిధి:బ్రిటన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ మినిస్టర్ రనిల్ జయవర్ధనతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. లండన్‌లోని మంత్రి జయవర్ధన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ విధానాలు, పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం ప్రాధాన్యతలు, తెలంగాణలో ఉన్న (మిగతా 2లో..)

# రైతులు ఆందోళన చెందొద్దు.. తడిసిన వరి ధాన్యం కొంటాం: కేసీఆర్



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసిపోయిన సంగతి తెలిసిందే. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండిపోయారు. ఈ క్రమంలో రైతులకు సీఎం కేసీఆర్ ఊరటనిచ్చే విషయాన్ని వెల్లడించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని కొంటామని సీఎం స్పష్టం చేశారు. పల్లె, పట్టణ ప్రగతిపై సమీక్ష సందర్భంగా వరి ధాన్యం కొనుగోళ్లపై కూడా కేసీఆర్ ఆరా తీశారు.వర్షాకాలం సమీపిస్తుండడంతో ధాన్య సేకరణ వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం తూకం, గన్నీ బ్యాగులు, రవాణా, మిల్లుల్లో దిగుమతితో పాటు పలు విషయాలను అధికారులను అడిగి కేసీఆర్ తెలుసుకున్నారు. మొత్తం 56 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 20 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. అకాల వర్షాల కారణంగా అక్కడక్కడ వరిధాన్యం తడుస్తున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంత ఖర్చయినా వెనుకాడకుండా.. తడిసిన ధాన్యంతో పాటు చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. కేంద్రం కొన్నా కొనకున్నా బాయిల్డ్ రైస్‌ను కూడా ఖర్చుకు వెనకాడకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు.

# పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తుల వెల్లువ..

## 17 వేల పోస్టులకు 9లక్షల దరఖాస్తులు



హైదరాబాద్, : పోలీసు ఉద్యోగాల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) ద్వారా పోలీసు శాఖలోని ఎస్ఐ, కానిస్టేబుళ్ళ పోస్టులతో పాటు రవాణా, ఎక్సైజ్, ఫైర్, జైళ్ళ శాఖలలోని ఖాళీల భర్తీకి వరుస నోటిఫికేషన్లు వెలువడిన విషయం తెలిసిందే. (మిగతా 3లో..)

# కర్ణాటక ప్రాజెక్టులపై కోర్టుకు, తెలంగాణ రాష్ట్రం యోచన.. అప్పర్ భద్ర, అప్పర్ తుంగపై పోరాటం



హైదరాబాద్, : కృష్ణా నదిపై కర్ణాటక రాష్ట్రం నిర్మించతలపెట్టిన అప్పర్ భద్ర, అప్పర్ తుంగ ప్రాజెక్టులను తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అప్పర్ భద్ర ప్రాజెక్టు ద్వారా 10 టీఎంసీల నీటిని, అప్పర్ తుంగ ప్రాజెక్టు ద్వారా 20 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం ఈ రెండు ప్రాజెక్టులను తలపెట్టింది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే తెలంగాణకు ఎగువ నుంచి చుక్క నీరు కూడా రాదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. (మిగతా 2లో..)



జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## రాజ్యసభకు గాయత్రి రవి ఎన్నిక కావడంతో నియోజవర్గంలో సంబరాలు




మధిర మే 18 ప్రజా ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఖమ్మం జిల్లా మున్నూరు కాపు బిడ్డ టైగర్ గాయత్రి రవి అన్నకు మధిర నియోజకవర్గంలో లోమన కాపు గాయత్రీ రవి కు రాజ్యసభ ఎన్నికల కావటంతో నియోజకవర్గంలో గాయత్రీ రవి నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు అనంతరం మధిర మున్సిపాలిటీ పరిధిలో గాయత్రి రవి ని ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎంపిక చేయటం కాపు బిడ్డగా సంబరాల్లో మునిగితేలారురాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షులు, గ్రానైట్ కింగ్ శ్రీ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యుడిగా నియమించడం పట్ల మున్నూరు కాపు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం తరపున శుభాభినందనలు తెలుపుతున్నాము వ్యాపార సామ్రాజ్యానికి రారాజుగా వెలుగొందుతున్న రవిచంద్ర అన్న చేతికి ఎముక లేదు అన్నట్లుగా అభాగ్యులను అన్నార్తులను ఆదుకుంటూ, విద్య వైద్యానికి సహాయం అందిస్తూ నేడు రాజ్యసభ కు ఎన్నికైన ఈ తరుణంలో ఆ భగవంతుడు ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాం నియోజకవర్గ అధ్యక్షులు .ఆళ్ల కృష్ణరంగిశెట్టి కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ ఆవుల కిరణ్ చిట్టి బాబు సర్పంచ్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు రావూరి కృష్ణదేవిశెట్టి కృష్ణదేవరపల్లి సుబ్రహ్మణ్యంబూస కోటేశ్వరరావు దాన్నిశెట్టిశ్రీనివాసరావుసాదంవెంకటేశ్వరరావువాసంశెట్టి కోటేశ్వరరావుసుంకు మోహన్ దాస్ చలమల శ్రీనివాసరావుఎడ్ల సాంబయ్య గూడెల్లి కిరణ్ ఎర్రుపాలెం మండలం కాపుబిడ్డ అధ్యక్షులు కామిశెట్టి బాబు శ్రీను బోనకల్లు మండలం కాపుబిడ్డ అధ్యక్షుడు కొండలరావు చింతకాని మండల అధ్యక్షులు తిరుపతి అంజయ్య ముదిగొండ అధ్యక్షులు శ్రీనివాస రావు శ్రీనివాస రావు మున్సిపాలిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు ఆళ్ళ శ్రీనివాస్ పెద్దిరెడ్డి సూరి కరెంటు ఉపేంద్ర నాగేశ్వరావు రామ్ శెట్టి కళ్యాణ్ నాగరాజు భాస్కర్ రావు లక్ష్మణరావు భాస్కర్ పాల్గొన్నారు

## కోర్టు సమస్యలు పరిష్కరించాలని హైకోర్టు జడ్జికి వినతి



లక్షెటిపేట, మే18, ప్రజా పాలన ప్రతినిధి:అడీషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లక్షెటిపేట కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోర్ట్ పోలియో జడ్జి హైకోర్టు జడ్జి విజయ్ సేన్ రెడ్డి కి హైకోర్టులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోర్టులో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని జడ్జికి విన్నవించారు. అంతకు ముందు జడ్జికి న్యాయవాదులు పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెటిపేట కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రదీప్ కుమార్ న్యాయవాదులు ఈ.రాజేశ్వరరావు కేతిరెడ్డి భూమరెడ్డి గూడూరు గోవిందరావు అక్కల శ్రీధర్ వేల్పుల సత్యం రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలను పాటించాలి: ఎస్పి కె సురేష్ కుమార్




ఆసిఫాబాద్ జిల్లా మే18 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కేసుల దర్యాప్తులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల గౌరవంగా వ్యవహరించాలని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో శాంతిభద్రతలపై బుధవారం ఎస్పి కే సురేష్ కుమార్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ విజయ సాధనకు ఒక ముందుచూపు, దానిని సాధించడానికి ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహం పోలీస్ అధికారులు కలిసి ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు నచ్చే విధంగా మనం అందించే సేవలలో, కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న సేవలను కాకుండా కాలానుగుణంగా సమాజంలో ఉద్ధరించిన నేరాలతో ప్రముఖంగా ఉండి అరికట్టేందుకు సిద్ధం కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అయినా గంజాయిని, నకిలీ పత్తి విత్తనాలు, అంతమొందించే దిశగా రాత్రింబవళ్ళు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆఛేశ్వర్ రావు, భీమ్రావు, డిఎస్పిలు, పోలీస్ అధికారులు, ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలజగడాలకు... ఫుల్ స్టాప్ ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జున సాగర్ కుడి కాలువ ఆయకట్టు, కేసీ కెనాల్ ఆయకట్టు ప్రాంతాలకు నీటిని వినియోగిస్తున్నారు, ఈ నీటి కేటాయింపులు జరగడంలో ఔచిత్యం ఏమిటో అర్థం కావడం లేదు. పైగా కృష్ణా బేసిన్‌లో ఉండే తెలంగాణ ప్రాంతాలు ఎండుతుండగా, కృష్ణా బేసిన్‌లో లేని రాయలసీమకు నీరు ఇవ్వడం కోసం పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు సరికాదని తెలంగాణ వాదన. ఇక తెలుగుగంగ చెన్నయికి నీరు ఇచ్చేదే అయినప్పటికీ ఆ కాలువ ఆధారంగా వెలిగోడు, కండలేరు, సోమశిల వంటి రిజర్వాయర్లు నిర్మించి వాటిని అక్రమంగా నింపి రాయలసీమకు శ్రీశైలం నీటిని మళ్లిస్తున్నారని తెలంగాణ ఆరోపిస్తోంది. అసలు చెన్నయికి ఇస్తామన్న నీరు కూడా ఇవ్వకుండా ఆ వంకతో రాయలసీమ ప్రాజెక్టులు నింపుకుంటూ తమకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ వాదన. దీంతో అటు పులించింతల, ఇటు పట్టిసీమ వలన కృష్ణా డెల్టా రైతులకు సాగునీటికి భరోసా దక్కింది. రాయలసీమ, తెలంగాణ వివాదం అలానే ఉండిపోయింది.రాయలసీమలో చాలా భాగం పెన్నా బేసిన్‌లో ఉంటుంది. కృష్ణా బేసిన్ గల తెలంగాణకు నీరు ఇవ్వకుండా, కృష్ణా బేసిన్ పరిధిలో లేని రాయలసీమకు ముందుగా నీరు ఇవ్వడాన్ని తెలంగాణ వ్యతిరేకిస్తుంది.తెలంగాణ విడిపోక ముందే జరిగిన కృష్ణా జలాల నీటి పంపకం విడిపోయాక కూడా యథాతథంగా కొనసాగించడం న్యాయం ఎలా అవుతుంది? న్యాయబద్ధమైన ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ నీటి వాటా ఇవ్వడమో? లేదా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడమో జరగాలని రాష్ట్రం కేంద్రాన్ని కోరినా స్పందన లేదు. బచావత్ ట్రిబ్యునల్ ముందు చూపుతో గంపగుత్తగా 811 టీఎంసీల నీటిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించి, అందులో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల నీరు వినియోగానికి అవకాశం ఇచ్చింది.46 ఏండ్ల క్రితం జరిపిన కేటాయింపులనే నేటికీ యథాతథంగా జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం.బచావత్ ట్రిబ్యునల్స్ ,బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్షపాత ధోరణితో తెలంగాణ అవసరాలను దాచిపెట్టి, కేవలం కోస్తాంధ్ర, రాయలసీమ అవసరాల గురించి మాత్రమే వాదనలు వినిపించి 100% బేసిన్‌లో ఉండి, కరువుతో సాగునీటికి, తాగునీటికి అవస్థలకు గురవుతున్న మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల కనీస ప్రస్తావన లేనందున తెలంగాణ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులో స్థానం లేకుండా పోయింది. శ్రీశైలం జలాశయం నీటిని నాగార్జునసాగర్ ఆయకట్టు అవసరాలకు, హైదరాబాద్ తాగునీటికి వదలడానికి ఏపీ ప్రభుత్వం నమ్మతించడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాకి 142 టీఎంసీల నీరు కేటాయించారు. జూరాల, రాజోలిబండ, బీమా ప్రాజెక్టులకు మాత్రమే జలాల కేటాయింపు ఉండగా నెట్టెంపాడు కల్వకుర్తి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు లేనేలేవు. నల్గొండ జిల్లాకు 135 టీఎంసీల నికర జలాలు ఉన్నప్పటికీ, నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 105, మూసీ ప్రాజెక్టుకు 9.4 టీఎంసీలు మాత్రమే కేటాయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఏఎస్ఆర్పీ, డిండి ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు లేకపోవడం, పాలమూరు రంగారెడ్డి డిండి ప్రాజెక్టులకు విభజనకు ముందే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వము ప్రారంభించినప్పటికీ, దానికి కూడా ప్రత్యేక అనుమతులు ఉండాలని ఆంధ్ర ప్రభుత్వం కోరడం మూర్ఖత్వం కాదా? తెలంగాణకు కృష్ణా గోదావరి నదులు తప్ప వేరే ఆధారం లేదు తెలంగాణలో బేసిన్ 68 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 32 శాతం మాత్రమే ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు. ఆంధ్రప్రదేశ్ 80 శాతానికిపైగా ఇతర నదులపై ఆధారపడి ఉంది. కోస్తాంధ్రలో వర్షపాతం ఎక్కువ. భూగర్భ జలాల లభ్యత కూడా అధికము, వరద జలాల, అదనపు జలాల వినియోగంలో కూడా ఆంధ్రప్రదేశ్ దిగువన ఉండటం కూడా అంశం కలిసొచ్చే అంశం.కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పాత్రపై తెలంగాణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తెలంగాణకు సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోంది. దాదాపుగా పోస్ట్‌మెన్ జాబ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ అక్రమాల గురించి దాదాపుగా పది లేఖలు రాసినప్పటికీ ఫలితం లేదు. కేంద్ర ప్రభుత్వము విభజన చట్టానికి విరుద్ధంగా ప్రాజెక్టులన్నింటినీ నదీజలాల బోర్డులకు అప్పచెబుతూ 2021 జూన్ 15న ఒక గెజిట్ తీసుకువచ్చింది, దీనివల్ల చట్టంలో లేని అధికారాలు కూడా నదీ జలాల పంపిణీ బోర్డులకు దక్కుతాయి. గెజిట్ ప్రకారం అనుమతి లేని ప్రాజెక్టులను మూసి వేసే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వము వెంటనే మేలుకో లేకపోతే భారీ నష్టం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ రద్దు చేయడానికి వెంటనే పూనుకోవాలి. ఎక్కువ ఏరియా బేసిన్ పరిధిని కొలమానంగా తీసుకొని చట్టబద్ధంగా నీటి జలాల పంపిణీకి దేశవ్యాప్తంగా అమలుకు రాజ్యాంగ సవరణలు చేయాలి. శాశ్వత ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి, నీటి పంపిణీ చట్టబద్ధ నిర్ణయాలతో జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి.

## వడ్లు తూకం ఐన వెంటనే రైతులకు రిసిప్ట్ లు ఇవ్వాలి: బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్



లక్షెట్టిపేట , మే18, ప్రజా పాలన ప్రతినిధి: వరిదాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తూకం ఐన వెంటనే సంబంధించిన రైతులకు రిసిప్ట్ లు ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పలు గ్రామాల్లో, వడ్ల కల్లాల వద్ద పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఐబిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను వడ్ల తూకంలో రైతులను 40 కిలోలకు 44, 45 కిలోలు తుకం వేస్తూ తీవ్రంగా మోసం చేస్తున్నారని , మిల్లులో మిల్లర్లు కూడా 40 కిలోలకు 1,2 కిలోలు తీస్తూ మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు, వడ్లు కాంటా అయిన తర్వాత రైతులకు రశీదు ఎందుకు ఇవ్వడం లేదని కొనుగోలు సెంటర్ వారిని ప్రశ్నించారు, జిల్లా కలెక్టర్ వద్ద నుండి రశీదు బుక్కులు కొనుగోలు సెంటర్ వారికి అందినా కూడా రైతులకు రశీదు లు ఇవ్వక పోవడం ఏంటని ప్రశ్నించారు, రైసు మిల్లర్లు రశీదు లు ఇవ్వద్దని అంటున్నారని కొనుగోలు సెంటర్ వాళ్ళు చెప్పడం జరిగింది, రైసు మిల్లర్ల వాళ్ళు , అధికార పార్టీ వాళ్లు అందరూ కుమ్మక్కు కావడం వల్లనే రైతులు నష్టపోతున్నారని అన్నారు, వడ్లు కాంట అయిన వెంటనే రైతులకు రశీదు ఇవ్వాలని , కాంట అయిన వడ్లను వెంటనే తరలించాలని లేకపోతే రైతులందరితో బీజేపీ పోరాటం మొదలు అవుతుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు విరమాళ్ళ హరిగోపాల్ రావు, మండల అధ్యక్షులు బోప్పు కిషన్, నాయకులు పెద్దపెల్లి పురుషోత్తం, గాదే శ్రీనివాస్, జోగుల శ్రీదేవి, కిసాన్ మోర్చ జిల్లా రమణా రావు, జిల్లా కోశాధికారి గుండా ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల మధు, ముష్కం గంగన్న , తోట సునీత, చాత్తరాజు శివ శంకర్, గడమల్ల చంద్రయ్య, హేమంత్ రెడ్డి, శ్రీరామ్, సమర సింహా, బొల్లారం సాయి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రాజెక్టులపై కోర్టుకు, తెలంగాణ రాష్ట్రం యోచన.. అప్పర్ భద్ర, అప్పర్ తుంగపై పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండు ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ నుంచి ఎటువంటి నీటి కేటాయింపులు లేకున్నా కర్ణాటక ప్రభుత్వం ముందుకు వెళ్లడం దారుణమని తెలంగాణ నీటిపారుదలశాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రిబ్యునళ్లకు, నిబంధనలకు విరుద్దంగా కర్ణాటక రాష్ట్రం వ్యవహరిస్తున్నా ఆ రాష్ట్ర నిర్ణయాల వైపే కేంద్రం మొగ్గు చూపే అవకాశం ఉండడంతో న్యాయపరమైన మార్గంలో వెళ్లి కర్ణాటకను నిలువరించాలని తెలంగాణ యోచిస్తోంది. ఇందుకు సుప్రీం కోర్టులో కేసు వేయాలని తెలంగాణ సాగునీటిశాఖ భావిస్తోంది. ఇందుకు న్యాయ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను సేకరిస్తోంది. అప్పర్ భద్ర, అప్పర్ తుంగ ప్రాజెక్టుల నిర్మాణానికి ఉపక్రమించిన కర్ణాటక ఎలాగైనా ఆ ప్రాజెక్టులను నిర్మించి తీరుతుందని ఆ రాష్ట్ర గత చరిత్ర తెలిసినా సీనియర్ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఈరెండు ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వొద్దని ఇప్పటికే కేంద్ర జలశక్తిశాఖకు తెలంగాణ లేఖ రాసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు నిలిపివేయాలని కోరింది.ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణమైతే తుంగభద్ర నుంచి కృష్ణలోకి నీటి ప్రవాహం బాగా తగ్గుతుందని, ఆ ప్రాజెక్టులు నిర్మాణమైతే తెలంగాణ నీటి ప్రయోజనాలు దారుణంగా దెబ్బతింటాయని తెలంగాణ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో జలశక్తి శాఖతోపాటు కోర్టులోనూ కర్ణాటకపై పోరాడాలని నిర్ణయించింది. నీటి కేటాయింపులు లేకుండా ఎగువన కర్ణాటకలో ప్రాజెక్టులను నిర్మిస్తే ఆ ప్రభావం దిగువన ఉన్న తెలంగాణ పై ప్రత్యక్షంగా పడుతుందని అధికారులు చెబుతున్నారు. చిన్న,మధ్య, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, లి ఫ్టుల రూపంలో సుమారు 288 టీఎంసీల అదనపు నీటిని కర్ణాటక వాడుకుంటోందని 2003లోనే టీఆర్ఎస్ పార్టీ సాక్షాధారాలతో సహా కేంద్ర జలసంఘానికి లేఖలు రాసింది. కర్ణాటకలో, కేంద్రంలో బీజేపీనే అధికారంలో ఉండడంతో అప్పర్ భద్ర, అప్పర్ తుంగ ప్రాజెక్టులకు ఆ రాష్ట్రం సులువుగా అనుమతులు సాధించే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ భావిస్తోంది. ఈ నేపథ్యంలో కోర్టులో కేసు వేయటం ద్వారా అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు కర్ణాటక ప్రభుత్వాన్ని నిలువరించేందుకు అవకాశాలు చిక్కుతాయని తెలంగాణ అంచనా వేస్తోంది.



**రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి రెండున్నర దశాబ్దాలుగా ఆదర్శ ఫౌండేషన్ కేకేఆర్ఎమ్ ట్రస్టుల ద్వారా చేస్తున్న సామాజిక సేవల గురించి వివరించిన, ఛైర్మన్ డాక్టర్ లయన్ కుసుమ భోగరాజు. ఈ సందర్భంగా గవర్నర్ ఆయన చేస్తున్న సేవలను అభినందించారు.**

## బ్రిటన్ మినిస్టర్ రనిల్ జయవర్ధనతో మంత్రి కేటీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలకు సంబంధించిన పలు అంశాలపైన చర్చించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బయో ఏషియా సదస్సులో పాల్గొనాల్సిందిగా జయవర్ధనకు మంత్రి కేటీఆర్ ఆహ్వానం పలికారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టిఎస్-ఐపాస్ విధానం గురించి తెలుసుకున్న బ్రిటన్ మంత్రి, ఈ విధానం పైన ప్రశంసలు కురిపించారు.

## కాంగ్రెస్‌కు హార్దిక్ పటేల్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

పని చేయడానికి ఈ అడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను" అని రాజీనామా లేఖను షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీపై హార్దిక్ విమర్శలు చేస్తున్నారు. పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత లేదని, పార్టీలో అంతర్గత పోరులు సైతం తారా స్థాయిలో ఉన్నాయంటూ హార్దిక్ పలుమార్లు చెప్పుకొచ్చారు. అయితే ఒకానొక సమయంలో ఈ కుమ్ములాటలను పార్టీ చక్కదిద్దుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ వాస్తవంలో అలాంటిదేమీ జరగలేదని హార్దిక్ రాజీనామా చెబుతోందని విశ్లేషకులు అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

వరంగల్: వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. ఖానాపూర్ మండలం అశోక్‌నగర్‌లో రోడ్డుప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. బాధితులు పెళ్లి సామాన్లకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. మృతులు సీతమ్మ, బిచ్య, స్వామి, గోవింద్, శాంతమ్మగా గుర్తించారు. మృతులంతా పర్షతండాకి చెందిన వారు. శుభకార్యం జరగాల్సిన ఇంట విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# మరింత విస్తరించిన నైరుతి రుతుపవనాలు..

**నేడు ఉరుములతో కూడిన వర్షాలు..!**

హైదరాబాద్ : రాష్ట్రంలో ఈ నెల 22వ తేదీ వరకు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే గురువారం పలు జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పలు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళఖాతంలోని పలు ప్రాంతాలకు, మొత్తం అండమాన్ నికోబార్ దీవులకు, మొత్తం అండమాన్ సముద్రంలో నైరుతి రుతుపవానలు మరింతగా విస్తరించాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర– దక్షిణ ద్రోణి మధ్య ప్రదేశ్ నుంచి విదర్భ, మరట్వాడ, ఇంటీరియర్ కర్నాటక మీదుగా అంతర్గత తమిళనాడు వరకు సముద్ర మట్టానికి 0.9కిలో మీటర్ల ఎత్తులో ఉందని పేర్కొన్నది.

గత 24 గంటల్లో దేవరకద్రలో అత్యధిక వర్షపాతం నమోదు

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో 20 జిల్లాల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో 8.11 సెంటిమీటర్లు, వికారాబాద్ జిల్లా దోమలో 5.08, నారాయణపేట జిల్లా కృష్ణలో 4.75 సెంటీ మీటర్ల వర్షం కురిసినట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

తగ్గుతున్న ఉష్ణోగ్రతలు..

వర్షాల ప్రభావంతో రాష్ట్రంలో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. బుధవారం పగటి ఉష్ణోగ్రతలు 19 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా నమోదు అయ్యాయి. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 41.9 డిగ్రీల సెంటిగ్రేడ్, జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా చిట్యాల 41.5, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ 41.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు 41.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# 1996 నుండి ఉద్యమించిన మలి తెలంగాణ కారుల బహిరంగ లేఖ



అందరం కలిసి ఉద్యమం చేసినం. అందరం కలిసి పరిపాలన సాగిద్దాం అనుకున్నం. కాని గిట్ల జరుగుతున్నదేమిటి?

నాడు మర్రి చెన్నారెడ్డి తో పాటు మదన్ మోహన్, మల్లికార్జున్, యం. సత్యనారాయణ రావు, జె. చొక్కా రావు, జి. వెంకటస్వామి వంటి వాల్లంత కలిసి ఉద్యమం చేసి కలిసి ఎదిగినారు. అస్సాం లో కూడా ఇంట్లోనే ఎదిగినారు. కాని ఇపుడు గిట్ల ఒక్కింటికి ఫాం హౌస్ కు పరిపాలన బందీ అయిందేమిటి? అందరి సమిష్టి ఎదుగుదల బదులు ఉద్యమకారుల తలలు తెగినయేమిటి? టైగర్ నరేంద్ర, విజయశాంతి, స్వామి గౌడ్, ఈటల రాజేందర్...దాసోజు శ్రవన్ , మహేందర్ రెడ్డి, రఘు నందన్.. ఎంతోమంది! ద్రోహులు అందరం ఎక్కారు! ఇకనుంచి ఏ నాయకున్ని నమ్మి నాయకుడిని చేయవద్దని ప్రజల కిచ్చిన సందేశమా ఇది? కెసిఆర్, వినోద్, కేటీఆర్, కవితా, హరీష్, సంతోష్! మీరే చెప్పండి! ఆర్ కృష్ణయ్య, బి ఎస్, పాశం యాదగిరి తదితరులను రాజ్యసభ కు పంపాల్సింది ఎవరు? మిమ్మల్ని నాయకులుగా ఉద్యమం లో గౌరవించి మేం తప్పు చేశామని మీరు చెప్ప దలచుకున్నారా? ప్రొఫెసర్ జయశంకర్ , ఇన్నయ్య, వి. ప్రకాశ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, గద్దర్, గూడు అంజయ్య, ఈటల, టైగర్ నరేంద్ర, అందెశ్రీ.. మేమంతా..మీకు నాయకత్వం అందించి మద్దతు ఇచ్చి కలిసి నడవడం, వెలమలను ప్రమోట్ చేయడం చారిత్రక పొరపాటు అని బీసీలకు, ఉద్యమకారులకు, చరిత్రకు గుణపాఠం చెప్పదలుచుకున్నారా? మీరే చెప్పండి!



**– బి ఎస్ రాములు.**
**సామాజిక తత్వవేత్త.**
**శతాధిక గ్రంథకర్త. తెలంగాణ తల్లి రూపకర్త.**
**1996 నుండి తెలంగాణా రాష్ట్ర సాధన కై బంగారు తెలంగాణ కై ఉద్యమిస్తున్న సాహిత్యవేత్త.**
**తత్వవేత్త.**

# బండి సంజయ్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు :మాగంటి గోపినాధ్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):తమ ప్రభుత్వం చెప్పిన పనులను చేసి చూపించాము కాబట్టే ప్రజల ముందు ధైర్యంగా తిరుగుతున్నామన్నారు జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఎ, హైదరాబాద్ జిల్లా టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాగంటి గోపినాథ్. సి ఎం కేసి ఆర్, మంత్రి కేటీఆర్ కృషి వల్లే హైదరాబాద్ పరిధిలో భూముల రేట్లు అధికంగా పెరిగినట్లు ఆయన తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ లలో పలు బస్తీ లలో సమస్యలపై శంఖరావం పేరుతొ పాదయాత్ర నిర్వహించి బస్తీ వాసుల ప్రతీ ఇంటి గడప తడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అంటేనే భారతీయ జూటా పార్టీ అని, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు, పాదయాత్ర అంటే నిర్వీరామంగా ఉండాలని, ఇష్టం వచ్చినట్టు చేయడం కాదన్నారు....

## షాపింగ్ మాల్స్‌లో బాంబు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

కరీంనగర్ : షాపింగ్ మాల్స్‌లో బాంబు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మూడు షాపింగ్ మాల్స్‌లలో బాంబు ఉన్నట్టు ఇటీవల ఫోన్ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ఈ ఫోన్ కాల్ ఆధారంగా పలు షాపింగ్ మాల్స్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చివరకు ఫేక్ కాల్‌గా నిర్ధారణ అయింది. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు చివరకు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## కుళ్లిన ఆలుగడ్డలతో అల్లం పేస్ట్

హైదరాబాద్/పహాడీషరీఫ్: నకిలీ ఉత్పత్తులు తయారు చేస్తున్న కంపెనీలపై జల్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు దాడులు చేశారు. కమిషనర్ జి.పి.కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల్లో తనిఖీలు చేశారు. నాలుగు బ్యాటరీ కంపెనీలతో పాటు, అల్లం వెల్లుల్లి తయారీ కంపెనీ, పుట్నాలు, కుర్‌కురే తయారీ కంపెనీలను పరిశీలించారు. అల్లం వెల్లుల్లి పేస్ట్‌లో కుళ్లిన ఆలుగడ్డలు, అరటి పళ్లు, ఉప్పు, బటర్‌సోడా, మిశ్రమం కలిపి పేస్ట్ తయారు చేస్తున్న సంస్థను సీజ్ చేశారు. నకిలీ కుర్‌కురే కంపెనీని కూడా సీజ్ చేశారు. జీరో దందా (ట్యాక్స్ చెల్లించని) పుట్నాల కంపెనీ, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయని గ్లాస్‌ఫ్యాక్టరీని మూయించారు.

# పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తుల వెల్లువ..

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 17 వేల పైచిలుకు పోస్టుల కోసం టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ దరఖాస్తులను ఆహ్వానించగా, మంగళవారం నాటికి దాదాపు ఏడున్నర లక్షల దరఖాస్తులు అప్‌లోడ్ అయినట్లు అధికారులు చెప్పారు. ఇందులో ఒక్క పోలీసు శాఖలోని ఉద్యోగాల కోసవే దాదాపు నాలుగున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 2018 లో రాష్ట్ర పోలీసు శాఖ 16 వేల పై చిలుకు ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా దాదాపు ఏడున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ సారి గతంలో వచ్చిన దరఖాస్తుల కంటే ఎక్కున దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తులను ఫరిశీలించగా 48 శాతం మంది అభ్యర్థులు ఒక్క పోస్టుకు దరఖాస్తు చేసుకోగా, 29 శాతం మంది రెండు పోస్టులకు, 17 శాతం మంది మూడు పోస్టులకు, నాలుగు శాతం మంది నాలుగు పోస్టులకు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు.ఇందులో 68 శాతం మంది తెలుగు, 32 శాతం మంది ఇంగ్లీషును ఎంపిక చేసుకున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి 29 శాతం దరఖాస్తులు రాగా, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆసిఫాబాద్, నారాయణపేట, సిరిసిల్ల జిల్లాలనుంచి కేవలం ఒక్క శాతం దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకునేందుకు 20 వ తేదీ శుక్రవారం వరకు గడువు ఉంది కాబట్టి మరో లక్షన్నర దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా తొమ్మిదిన్నర లక్షల వరకు దరఖాస్తులు అందవచ్చని అంటున్నారు. పోలీసు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన హెల్ప్‌లైన్‌కు 11,972 కాల్స్ రాగా, అందులో 11,449 పరిష్కరించినట్లు అధికారులు వెల్లడించారు.

ఆగస్టులో ప్రిలిమినరీ పరీక్షలు..

టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ ద్వారా జరిగే నియామకాలకు సంబంధించి ఆగస్టు మాసంలో ప్రిలిమినరీ పరీక్షలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటి నుంచే అధికారులు కసరత్తును ముమ్మరం చేశారు. పరీక్షా కేంద్రాలలో అభ్యర్థుల ఫేస్, అర చేయి బయో మెట్రిక్, డిజిటల్ సైన్ తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 20 తో ముగియనున్న నేపథ్యంలో 21వ తేదీ నుంచి డేటా సెంట్రలైజ్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తామని బోర్డు అధికారులు తెలిపారు. దరఖాస్తుల ఆధారంగా పరీక్షా కేంద్రాలు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ టీంలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లతో ఫాటు హాల్ టికెట్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు కనీసం రెండు మాసాలు పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఒమిక్రాన్ తో ఉత్తరకొరియా విలవిల

న్యూఢిల్లీ, మే 18,:రెండేళ్లుగా కరోనా నుంచి బారినపడకుండా తనను తాను రక్షించుకున్న ఉత్తర కొరియాలో ప్రస్తుతం మహమ్మారి తన విశ్వరూపం చూపిస్తోంది. రాజధాని ప్యోంగాంగ్‌లో తొలి కేసు వెలుగు చూసింది. అప్పటి వనుంచి మహమ్మారి వేగంగా వ్యాపిస్తోంది. ఇప్పటి వరకు 42 మంది కరోనా బారిన పడి చనిపోయారు.కరోనా మహమ్మారి వ్యాప్తిని ఉత్తర కొరియా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. దేశ చరిత్రలో ఘోరమైన విపత్తుగా పరిగణించి కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ విపత్కర సమయంలో ప్రభుత్వం, ప్రజలు కలిసి కరోనాతో పోరాడలని అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ పిలుపునిచ్చారు. గతంలో ఎప్పుడూ మాస్క్‌తో కనిపించని ఆయన ఇప్పుడు మాస్క్ ధరించి దర్శనమివ్వటం కరోనా తీవ్రతను తెలియజేస్తోంది.. కోవిడ్ విషయంలో గత రెండున్నర ఏళ్లుగా బయటి నుంచి సాయం పొందటాన్ని కిమ్ ప్రభుత్వం తిరస్కరించింది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిన పొట్టన పెట్టుకోవటం చూసి కూడా టీకా పట్ల విముఖత ప్రదర్శించాడు. తమ సోషలిస్టు విధానాలతో కరోనా దేజంలో అడుగు పెట్టకుండా చేస్తామని ప్రగల్భాలు పలికాడు. కానీ, కరోనాకు అంతా సమానమే.. సోషలిజం ..క్యాపిటలిజం అనే తేడా లేదు. ఏ మాత్రం ఏమరపాటుతో ఉన్నా తన ప్రతాపం చూపిస్తుంది. ఇప్పుడు ఉత్తర కొరియాకు దాని తాజా బాధితురాలిగా మారింది.ఒమిక్రాన్ కేసుల సంఖ్య ఆందోళన కలిగించే స్థాయిలో వేగంగా విస్తరిస్తోంది. కేవలం మూడు రోజులలో దేశంలో బాధితుల సంఖ్య 8,20,620కు చేరింది. రాజధాని ప్యోంగ్యాంగ్ నుంచే అధికంగా రోజు వారీ కేసుల సంఖ్య పెరుగుతోంది. పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారిలో 3,24,550 మంది ప్రస్తుతం వైద్య చికిత్సం పొందుతున్నారు.అత్యంత అధ్వాన్నమైన ప్రజారోగ్యవ వ్యవస్థలను కలిగిన దేశాలలో ఉత్తర కొరియా ఒకటి. పశ్చిమ దేశాల ఆంక్షల నేపథ్యంలో దేశం తీవ్ర పేదరికాన్ని అనుభవిస్తోంది. కోవిడ్ వ్యాక్సిన్‌లు, యాంటీ వైరల్ ట్రీట్‌మెంట్ డ్రగ్స్ , మాస్–టెస్టింగ్ సదుపాయాలు వంటి అందుబాటులో లేవు. వ్యాక్సిన్ సాయానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందుకు వచ్చినా ఉత్తర కొరియా ప్రభుత్వం నిరాకరించింది. దాంతో రెండున్నర కోట్ల ప్రజలు కరోనా టీకాకు దూరంగా ఉన్నారు.కరోనా పట్ల ఉత్తర కొరియా ప్రభుత్వం ఆది నుంచీ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. ఐతే, పొరుగున ఉన్న చైనాలో ఇటీవల ఒమిక్రాన్ వేరియంట్ విజృంభించింది. అక్కడి నుంచే ఉత్తర కొరియాకు మహమ్మారి దిగుమతి అయిందని బావిస్తున్నారు.టీకా అందుబాటులో లేకపోవటంతో ప్రస్తుతం ఒమిక్రాన్ నియంత్రణకు కఠిన లాక్‌డౌన్ మినహా మరో మార్గం లేదు. ఇప్పటి వరకు మనం చూసిన వేరియంట్లతో పోల్చితే ఒమిక్రాన్ పది రెట్లు వేగంగా వ్యాపిస్తుంది. అందుకే, ఎన్ని కఠన చర్యలు అమలు చేసినా రోజు వారీ కేసుల సంఖ్య భారీగా ఉంటోంది. దేశంలోని అన్ని ప్రావిన్సులు, నగరాలు, కౌంటీలు పూర్తిగా లాక్ డౌన్‌లోకి వెళ్లిపోయాయి. ఉత్తర కొరియా జీడీపీలో ఇరవై శాతాన్ని మిలటరీ మీద ఖర్చు చేస్తున్నారు. కానీ, ప్రజారోగ్యంపై ఖర్చు చేసేది అంతంత మాత్రమే. 2019లో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం 43 శాత మంది ఉత్తర కొరియా ప్రజలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. గత పాతికేళ్లలో క్షయ రోగుల సంఖ్య పెరుగుతూ పోతోంది. 2016 లెక్కల ప్రకారం ప్రతి లక్ష మందికి 640 మంది టీబీ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఐతే, ఉత్తరకొరియా దీన స్థితిని చూసి లాభాపేక్ష లేని కొన్ని అంతర్జాతీయ సంస్థలు ఆ దేశ ఆరోగ్య సంరక్షణ మెరుగుకు సాయం అందిస్తున్నాయి. 2010లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఉత్తర కొరియాలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ పై పరిశోధన నిర్వహించింది. ఒక వ్యక్తిపై ఏడాదికి ఒక్క డాలర్ కూడా ఖర్చు చేయటం లేదు. ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా ఇది తక్కువ. ఉత్తర కొరియా అనుసరించే రాజకీయ విధానలతో సంబంధం లేకుండా మానవతా దృక్పతంతో సహాయం చేయాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రపంచ దేశాలను కోరుతోంది.

# ఢమాల్ మంటున్న రూపాయి

ముంబై, మే 18, :భారత కరెన్సీ రూపాయి విలువ పతనం గత కొన్ని రోజులుగా కొనసాగుతూనే ఉంది. ఈ రోజు కూడా ఇంట్రాడేలో కనిష్ఠమైన 77.69ని తాకింది. చైనా ఎకానమికి పరిస్థితులకు సంబంధించిన డేటాతో పాటు అంతర్జాతీయంగా మాంద్యం పరిస్థితులు ఈ పతనానికి కారణంగా తెలుస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవటం కూడా రూపాయి విలువ కోల్పోవటానికి కారణంగా నిలుస్తోంది. శుక్రవారం మార్కెట్ సెషన్ లో రూపాయి విలువ కొంత మేర పుంజుకుని 77.31కి చేరుకుంది. ఆ రోజు అమ్మకాలను కట్టడి చేసేందుకు భారతీయ రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగింది. డాలర్ తో రూపాయి మారకపు విలువ 77 స్థాయిని దాటడం మార్చిలో తొలిసారిగా దాటింది. అధిక ఆయిల్ ధరలు కూడా డాలర్ మారక విలువపై ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో యూఎస్ డాలర్ రెండు దశాబ్దాల గరిష్ఠ స్థాయి నుంచి ఎడ్జ్ అయ్యింది. ఆరు కరెన్సీల బాస్కెట్‌తో జూ డాలర్ బలాన్ని అంచనా వేసే డాలర్ ఇండెక్స్ 0.01% తగ్గి 104.19 వద్ద ట్రేడ్ అవుతోంది. రానున్న కాలంలో రూపాయి మారకపు విలువ సుమారు రూ.80 వరకు పడిపోవచ్చని తెలుస్తోంది. అంతర్జాతీయంగా వివిధ దేశాల్లో సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచటం వల్ల కూడా డాలర్ పై ప్రభావం పడుతోంది. డాలర్ తో రూపాయి విలువ పతనం ఇలాగే కొనసాగితే దిగుమతులు మరింతగా భారం కానున్నాయి. దీని వల్ల క్రూడ్ ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉంది. అసలు రూపాయి విలువ పతనం వల్ల ఐటీ, ఎగుమతులు చేసే కంపెనీలకు ఎక్కువ లాభం చేకూరనుంది. ఇదే సమయంలో విదేశీ ప్రయాణికులు ఎక్కువగా లాభపడనున్నారు. ఇవి కాక రెమిటెన్సస్ వ్యాపాలంలో ఉండే వారికి రూపాయి పతనం మంచి ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315


మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 19, మే 2022

## కాంగ్రెస్ పునరుత్థాన పథం

ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ప్రభుత్వాలు ప్రతీ ఐదేళ్లకు తప్పనిసరిగా ప్రజామోదం పొందవలసి ఉంటుంది. గల్ఫ్ దేశాలలో సంపూర్ణ రాచరిక పాలన వర్ధిల్లుతోంది. అయినప్పటికీ రాచరిక ప్రభువులు ముఖ్యంగా యువరాజులు ప్రజాస్వామ్య పాలకుల కంటే మెరుగ్గా పాలిస్తూ, నిరంతరం ప్రజానాడిని తెలుసుకుంటూ పాలితుల మన్ననలను పొందుతున్నారు. మరి ప్రజలలో నిరంతరం ఉండవల్సిన భారతీయ రాజకీయ పక్షాలు ప్రజలకు క్రమేణా దూరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, గతమెంతో ఘనకీర్తి కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఉదయపూర్‌లో నిర్వహించిన నవ సంకల్ప్ చింతన్ శివిర్ ప్రాధాన్యం సంతరించుకుంది. యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, ముడి చమురు ధరలు, విద్యలో వెనకబాటుతనం, వివిధ తెగల మధ్య సమతుల్యత పాటించడం మొదలైన సవాళ్లు, సమస్యలను అధిగమిస్తూ తమ దేశాలను మరింత సంపద్వంతం చేస్తున్న గల్ఫ్ దేశాల రాచరిక కుటుంబాలు నిరంతరం ప్రజలలో ఉంటాయి. అపార చమురు నిక్షేపాలు తమ స్వంత జాగీరులే అయినప్పటికీ ప్రజాభీష్టానికి అనుగుణంగా వ్యవహరిస్తుంటాయి. తమ విధానాలను, మనోభావాలను చాలా విస్పష్టంగా తమ ప్రజలకు చేరవేస్తాయి. జన్మతః అధికారం, అంతులేని సంపాదన ఉన్నప్పటికీ యువరాజులందరూ తమ పూర్వీకుల కంటే మిన్నగా పాలించాలనే ఆసక్తి చూపుతారు. అందుకే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారు. వివిధ తెగల పెద్దలతో తమ రాజ సౌధాలలో సదా మజ్లీస్ (భేటీ) జరుపుతుంటారు. ఇదే వారి విజయరహస్యం. ఇప్పుడిక భారత్‌లోని కాంగ్రెస్ పార్టీ విషయానికి వద్దాం. ఉదయపూర్‌లో జరిగిన చింతన శివిర్‌లో ప్రజలతో తమ సంబంధాలు తెగిపోయాయనే వాస్తవాన్ని అంగీకరించాలని కాంగ్రెస్‌కు యువరాజుగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ ఘంటాపథంగా చెప్పారు. ప్రజలతో మమేకం కావడానికి వారితో సంబంధాలను పునరుద్ధరించుకోవల్సిన అవశ్యకతను కూడ ఆయన నొక్కిచెప్పారు. యువతకు 50 శాతం ప్రాధాన్యం ఇస్తామని కూడ ఆ సమావేశం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశం నుంచి ఉపాధి కొరకు నిత్యం విదేశాలకు వెళ్లుతున్న వారందరూ యువకులు కదా. అయితే వారెవరినీ చేరుకోవడానికి కాంగ్రెస్ ఇప్పటి వరకు ప్రయత్నించలేదు. గల్ఫ్, యూరోప్, అమెరికా దేశాలలో కనీసం తెరాస, డియంకె తరహా ప్రాంతీయ పార్టీల కార్యకలాపాల ముందు కాంగ్రెస్ పత్తా లేకుండా పోతుంది. దుబాయిలో 2019లో రాహుల్ గాంధీ జరిపిన సమావేశం ప్రధాని నరేంద్ర మోదీ సభ కంటే దీటుగా జరిగింది. అయితే ఆ తర్వాత ఈ ప్రాంతం గురించి ఆయన ఏనాడూ పట్టించుకోలేదు. ప్రస్తుతం లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న వయనాడ్ (కేరళ) నియోజకవర్గానికి చెందిన యువజనులు పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాలలో ఉన్నారు. కాంగ్రెస్ ఎన్నడైనా వారి బాగోగుల గురించి పట్టించుకుందా? ఇక స్వదేశంలో యువత విషయానికి వస్తే, ఒకప్పుడు కీలకమైన యువజన కాంగ్రెస్ ఇప్పుడు కనుమరుగైంది. గులాం నబీ ఆజాద్ నుంచి వి.హనుమంతరావు దాకా నేటి కాంగ్రెస్ అతిరథ మహారథులు పలువురు యువజన కాంగ్రెస్ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసిన వారే కదా. ప్రజలలో ఉండవల్సిన పార్టీ వారికి ఎందుకు దూరమయింది? ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడవల్సిన పార్టీ పత్రికా సమావేశాలకు లేదా ట్వీట్లకు మాత్రమే ఎందుకు పరిమితమవుతోంది? ఆత్మవిమర్శ చేసుకోవాలి. బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని రూపొందించి ప్రజలలోకి తీసుకువెళ్ళగల్గిన నేతలు ఆ పార్టీలో కరువయ్యారు. సైద్ధాంతికంగా ఆ పార్టీ ఒక సందిగ్ధావస్థలో ఉంది. నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నా నాయకత్వ లేమి పార్టీని కృంగదీస్తుంది. చివరకు ఒక దశలో ప్రశాంత్ కిషోర్ తరహా వ్యూహకర్తల ముందు పార్టీని తాకట్టు పెట్టవల్సిన దుస్థితి దాపురించింది. వందిమాగధ గణం, కోటరీ స్వార్థాలు తెలిసి ఉండి కూడా వాటి నుంచి కాంగ్రెస్ బయటకు రాలేని దుస్థితిలో ఉంది. కనుకనే సమకాలీన రాజకీయాలలో ఉనికిని కోల్పోతోంది. తమ గతం నుంచి తేరుకుని వర్తమానంలోకి రాలేకపోతె ఎంతటి మహా వ్యక్తి అయినా, మహా సంస్థ అయినా కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. రాహుల్ గాంధీకి, చివరి మొగల్ చక్రవర్తి బహదూర్ షా జఫర్‌కు పెద్దగా తేడా లేదు. జఫర్ పాలన కేవలం ఎర్రకోట పరిసర ప్రాంతాలకే పరిమితం కాగా ఆయన సదా కవిత్వం, కళలు, చదరంగం ఆటలో నిమగ్నమై ఉండేవాడు. అటు మద్రాస్ నుంచి ఇటు చిట్టగాంగ్ వరకు వ్యాపించిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడడానికి బహదూర్ షా జఫర్ నాయకత్వమే ఏకైక మార్గమని 1857 తిరుగుబాటుదారులు భావించారు. అందుకే ఆయన్ని బలవంతంగా తమ నాయకుడిగా ప్రకటించారు. ఆ రకంగా గత్యంతరం లేని పరిస్థితులలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి చివరి మొగల్ చక్రవర్తి నాయకత్వం వహించాడు. అయిష్ట నాయకత్వం, బలమైన ప్రత్యర్థి కారణాన అది విఫలమయిందన్నది వేరే విషయం. ఇప్పుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పరిస్థితి అంతకంటే భిన్నంగా ఏమి లేదు. ఈ నేపథ్యంలో ఉదయపూర్‌లోని చింతన్ శివిర్‌తో కాంగ్రెస్ పార్టీ ఎంత వరకు నూతన జవసత్వాలను పుంజుకుంటుంది? ప్రజాక్షేత్రంలో అందునా ప్రత్యేకించి యువతకు చేరువయ్యే విధానంపైనే కాంగ్రెస్ పునరుజ్జీవనం ఆధారపడి ఉంది.

# వ్యక్తిపూజకు ఏ పార్టీ అతీతం?



చెట్టుకూకటి వ్రేళ్లతో కూలిపోయిన తర్వాత, దశాబ్దాలుగా భవనం చెదలు పడుతూ శిథిలమైన పిదప, జెండాలు వెలిసిపోయిన తర్వాత, నినాదాలు నూతిలో గొంతుకల్లా మారిన తర్వాత, పూర్వీకుల ఆత్మలు ఘోషలు ప్రతిధ్వనించడం ఆగిన తర్వాత భవిష్యత్ మళ్లీ చిగురిస్తుందా? సమాధుల మధ్య సెల్ఫీలు దిగడం చైతన్యం రగిలిస్తుందా? అన్న చింతనలో దేశంలో పలు రాజకీయ పార్టీలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది కాంగ్రెస్ పార్టీ. ఇటీవల ఉదయపూర్‌లో జరిగిన చింతన శిబిరంలో కాంగ్రెస్‌లో 400 మంది ప్రధాననేతలు ఆరు శిబిరాలుగా విడిపోయి కాంగ్రెస్‌ను పీడిస్తున్న అంశాలపై చర్చలు జరిపారు. కాని ఈ చర్చల ఆధారంగా తీసుకున్న నిర్ణయాల మూలంగా కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనం చెందుతుందా? అన్న ఆలోచన మాత్రం నేతల మనసును ఇంకా పట్టి పీడిస్తోంది. అసలు కాంగ్రెస్ పార్టీని జడత్వం ఎందుకు ఆవరించింది? ఎన్నికల్లో ఆ పార్టీ వరుస పరాజయాలు ఎందుకు ఎదుర్కొంటోంది? ఎన్నికల్లో పరాజయాలు ఏ పార్టీకైనా సాధారణమే. కాని ఒక పార్టీగా కూడా కాంగ్రెస్ ఎందుకు మనుగడ సాధించలేకపోతోంది? సంస్థాగతంగా, నిర్మాణాత్మకంగా, నాయకత్వ పరంగా, వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం లభిస్తున్న పార్టీగా, నిత్యం క్రియాశీలకంగా జనంలో తిరిగే నాయకులున్న పార్టీగా ఒక పార్టీ బలంగా ఉంటే అది ఎప్పుడో ఒకప్పుడు, ఎక్కడో ఒక చోట అధికారంలోకి వస్తుంది. కాని పార్టీ మూల స్వరూపమే చేవచచ్చినట్లు ఉంటే, జనం మనసుల్లో కనీసం బలమైన ప్రతిపక్షంగా కూడా కనపడకపోతే దానికి సమూలంగా మరమ్మతులు చేయడం అవసరం. రెండు నెలల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలను ఎద్దేవా చేస్తూ 'మీరు వందేళ్లయినా అధికారంలోకి రాదలుచుకోనట్లు కనపడుతోంది' అని వ్యాఖ్యానించారు. 'ఈ వందేళ్లూ మేము అధికారంలో ఉండేందుకు సన్నద్ధంగా ఉన్నాం' అని ఆయన అన్నారు. 'ఈ దేశంలో బలమైన ప్రతిపక్షం లేకపోవడం అనేది ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరం కాదు' అని కేంద్ర మంత్రి, బిజెపి మాజీ అధ్యక్షుడు నితీన్ గడ్కరి కూడా తర్వాత వ్యాఖ్యానించారు. ఒక ప్రధానమంత్రి, ఒక సీనియర్ కేంద్రమంత్రి కూడా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి వాపోతున్నారంటే ఆ పార్టీ తనను తాను అంతరించి పోకుండా కాపాడుకోవడం ముఖ్యమనుకోవాలి. నిజానికి 2014లో ఘోర పరాజయం చెందినప్పుడే కాంగ్రెస్ తీవ్రంగా ఆత్మ విమర్శ చేసుకుని ఉంటే, పార్టీ శ్రేణులు, నేతలు కకావికలు కాకుండా కాపాడుకుని ఉంటే ఇవాళ ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు. కాని పార్లమెంట్‌లో మోదీ విమర్శించినట్లు కాంగ్రెస్ 2014లో ఎక్కడున్నదో అక్కడే ఉన్నది. ప్రజలు తమంతట తాము మోదీ పాలన పట్ల విసిగెత్తి పోయి తమకు అధికారాన్ని అప్పగిస్తారన్న భ్రమలో కాంగ్రెస్ ఉన్నట్లున్నదని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా అన్నారు. ఉదయపూర్ చింతన శిబిరంలో తీసుకున్న నిర్ణయాల్లో ప్రత్యేకత ఏమీ లేదు. జనం అభిప్రాయాలు సేకరించి అధిష్టానానికి నివేదించేందుకు, ఎన్నికలు నిర్వహించేందుకు, జాతీయ స్థాయిలో శిక్షణ నిచ్చేందుకు మూడు విభాగాలు ఏర్పర్చాలని నిర్ణయించినట్లు ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకటించింది. అంటే ఇంతవరకూ ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోకుండానే పార్టీని నిర్వహిస్తున్నారా? అసలు ప్రజలు బిజెపికి, ముఖ్యంగా మోదీకి ఎందుకు ఓటు వేస్తున్నారో కాంగ్రెస్ పార్టీ తెలుసుకుంటే సరైన జ్ఞానోదయం లభిస్తుంది. ఎన్నికల నిర్వహణ అనేది నిరంతరం జరగాల్సిన పని. ఇప్పటి వరకూ కాంగ్రెస్ ఎన్నికల యాజమాన్యం గురించి జాతీయ స్థాయిలో ఆలోచించడం లేదనే విషయం ఈ నిర్ణయంతో తేటతెల్లమవుతోంది. ఇక జాతీయ స్థాయిలో శిక్షణ ఎవరికి ఇస్తారు? విచిత్రమేమంటే కాంగ్రెస్ పార్టీలో అత్యధికులు 50 ఏళ్లు దాటిన వారేనని ఉదయపూర్ డిక్లరేషన్‌లో అంగీకరించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూసినా, చివరకు ఉదయపూర్ సదస్సులో పాల్గొన్న వారిని చూసినా 50 ఏళ్లు దాటిన వారే. ఇప్పటికైనా సదస్సులో తీర్మానించినట్లు అన్ని పదవుల్లో 50 శాతం 50 ఏళ్ల లోపు ఉన్న వారికి కేటాయించగలిగితే బాగుంటుంది. అయినప్పటికీ మిగతా సగం పదవుల్లో మరణించేంతవరకూ కాంగ్రెస్ చూరును పట్టుకు వ్రేళ్లాడడానికి కురువృద్ధులు సిద్ధంగానే ఉంటారు. ఒక కుటుంబానికి ఒక పదవి అన్న నిబంధన కూడా హాస్యాస్పదంగా ఉన్నది. అయిదేళ్ల పాటు పార్టీకి పనిచేసిన కుటుంబ సభ్యులకు ఈ నిబంధన వర్తించదనడంతో గాంధీ కుటుంబ సభ్యులతో సహా మెజారిటీ నేతల పిల్లలు, సతీమణులు పార్టీలో పదవులు కొట్టేస్తూనే ఉంటారు. అయినా కాంగ్రెస్ పార్టీ బతికి బట్టకడితే కదా పదవుల గురించి మాట్లాడాల్సింది.. ఉదయపూర్ సదస్సులో తీసుకున్న నిర్ణయాల్లో అత్యధికం ప్రాధాన్యతా ప్రాతిపదికగా తీసుకోలేదేమో అని అనిపిస్తుంది. తమకు జనంతో సంబంధాలు లేవని రాహుల్ గాంధీ స్వయంగా చెప్పుకోవడం, ఇప్పటికైనా నిత్యం ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించడం ముఖ్యమని ప్రకటించడం, పార్టీలో అన్ని విభాగాల్నీ పునర్వ్యవస్థీకరించాలనుకోవడం మాత్రమే వాస్తవ ప్రాతిపదికగా తీసుకున్న నిర్ణయాలు కావచ్చు. సామాజిక న్యాయానికి సంబంధించి కొప్పులరాజు కీలక పాత్ర పోషించిన కమిటీ అనేక ప్రధాన సూచనలు చేసింది. 'ఎస్‌సి, ఎస్‌టి, ఓబీసీ, మైనారిటీలకు పార్టీలో 50 శాతం పదవులు కేటాయించాలి. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లను సమర్థించాలి. అప్పుడే ఈ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం కలుగుతుంది' అని కొప్పుల రాజు తన కమిటీ ప్రతిపాదనలను మీడియాకు తెలియజేశారు. కాని ఉదయపూర్ డిక్లరేషన్‌లో ఈ సిఫారసులకు ఎక్కడా స్థానం కల్పించలేదు. నిజంగా కాంగ్రెస్ అగ్రనేతలు కనుక ఈ ప్రతిపాదనలను అంగీకరించి ఉంటే దేశంలో ఒక అద్భుతమైన మార్పుకు ఆస్కారం ఏర్పడి ఉండేది. కాని వాటిని పట్టించుకోకపోవడం ద్వారా అసలు సిసలైన సామాజిక న్యాయానికి, మార్పులకు తాము సిద్ధంగా లేమని కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించినట్లయింది. నిజానికి ఈ సామాజిక న్యాయం కాంగ్రెస్ వల్ల లభించదని ప్రజలు భావించినందువల్లే కాంగ్రెస్ దెబ్బతిన్నదన్న విషయం ఆ పార్టీ నేతలు గమనించడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన నేత నాయకత్వంలో ఉండి మొత్తం దేశమంతటా పార్టీని ప్రేరేపించగల, జనాన్ని ఆకర్షించగల స్థితి భారతీయ జనతా పార్టీలో ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీలో లేదు. నిజానికి ఇందిరాగాంధీ హయాంలోనే కాంగ్రెస్ రాష్ట్రాల్లో దెబ్బతినడం ప్రారంభమైంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలో ఇందిరాగాంధీ కాలంలోనే కాంగ్రెస్ పరాజయాలు ఎదుర్కొంది. ఆ తర్వాత ఒడిషా, నాగాలాండ్, గోవా, త్రిపుర, ఉత్తరప్రదేశ్, అస్సాం, హర్యానా, మధ్యప్రదేశ్, కేరళ, పంజాబ్ వరుసగా చేజారిపోయాయి. ఇప్పుడు కాంగ్రెస్ కేవలం రెండు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నది. బలమైన ప్రాంతీయ స్థాయి నేతలు కూడా కాంగ్రెస్‌కు కరువయ్యారు. నిజానికి బలమైన నేతలను కాంగ్రెస్ అధిష్టానమే నరుక్కుంటూ వచ్చి, సామాజిక న్యాయానికి తిలోదకాలు ఇచ్చి, వందిమాగధత్వానికి విలువ కల్పించి, చివరకు తన కొమ్మను తానే నరుక్కునే పరిస్థితికి చేరుకుంది. ఇవాళ బిజెపి తర్వాత అత్యధిక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలన కొనసాగుతుండగా, బిజెపిని ఎదుర్కోవడం ఈ పార్టీలకు సైద్ధాంతికంగా చేత కాదని, కాంగ్రెస్ వల్లే చేతనవుతుందని రాహుల్ గాంధీ పలకడం ఉత్తరకుమార ప్రగల్భం కాక మరేమవుతుంది? విచిత్రమేమంటే కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించే నరేంద్రమోదీ కూడా ఇప్పుడు కాంగ్రెస్ దారిలోనే తన పార్టీని నడిపిస్తున్నారేమో అనిపిస్తోంది. కాంగ్రెస్‌లో వ్యక్తిపూజను పరాకాష్టకు చేర్చిన ఇందిరాగాంధీ లాగా మోదీ కూడా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు అస్సాంకు చెందిన కాంగ్రెస్ నేత, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరించిన దేవకాంత బారువా 'ఇందిరాయే ఇండియా, ఇండియాయే ఇందిరా' అని ప్రకటించి భక్తి పారవశ్యంలో తేలిపోయారు. ఆ సంస్కృతినే తర్వాతి కాలంలోనూ కాంగ్రెస్ నేతలు ప్రోత్సహించారు. రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ హయాంలో కూడా ఇదే సంస్కృతి కొనసాగింది. గాంధీ కుటుంబమే దేశానికి ప్రథమ కుటుంబమని ప్రకటించిన సీనియర్ కాంగ్రెస్ నేత పిసి చాకో కాంగ్రెస్ పార్టీలో చివరకు ఎవరూ మిగలరంటూ ఆ పార్టీ వదిలిపెట్టి వేరే పార్టీలో చేరారు. ఉదయపూర్ సదస్సులో కూడా కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, ప్రియాంకల చుట్టూ తిరగడానికి, వారి అమూల్యమైన వాక్కులు వినడానికే తహతహలాడారు. ఇవాళ నరేంద్రమోదీ కూడా ఇదే వందిమాగధ సంస్కృతిలో కొట్టుకుపోతున్నట్లు కనిపిస్తోంది. దేశంలోనూ, విదేశాల్లోనూ జనం 'మోదీ, మోదీ' అంటుంటే ఆయన కళ్లలో ఆనందం కనిపిస్తోంది. తన చుట్టూ ఉన్న ప్రతి నేతా తనను భజించాలని, తన నామస్మరణ చేయాలని ఆయన భావిస్తున్నట్లు అనిపిస్తోంది. ఇవాళ ప్రతి చోటా మోదీ చిత్రాలే కనపడుతున్నాయి. అన్నిటా మోదీకే ఘనతను ఆపాదిస్తూ ఆయనను వ్యక్తిగతంగా శ్లాఘించడం ముమ్మరంగా మారింది. భారతీయ జనతా పార్టీ అనే సంస్థ కూడా పూర్తిగా మోదీ చుట్టే తిరుగుతోంది. మోదీయే జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ ప్రధాన ప్రచారకుడయ్యారు. కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్ర నేతలు పూర్తిగా అనామకులుగా కనిపిస్తున్నారు. మోదీని ఏ విధంగా సంతోష పెట్టాలో బిజెపి నేతలందరికీ తెలిసినట్లు కనిపిస్తోంది. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి 21 ఏళ్లు, ప్రధానమంత్రి పదవి చేపట్టి ఎనిమిదేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ, ప్రభుత్వాలు ఉత్సవాలు చేసేందుకు సిద్ధపడుతున్నాయి. ఇటీవల 'మోదీఏ20' అన్న పుస్తకంలో వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో వ్యాసాలు రాయించి ప్రచురించడమే కాక, విజ్ఞాన్ భవన్‌లో ఉపరాష్ట్రపతి, హోంమంత్రి సమక్షంలో భారీ ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమాన్ని జరిపి మోదీపై వ్యక్తిగతంగా ప్రశంసల వర్షం కురిపించారు మొత్తం కేంద్రమంత్రులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ పుస్తకం ప్రజలకు భగవద్గీతలాంటిదని హోంమంత్రి అన్న తర్వాత అవతార పురుషుడు ఎవరో ఆయన చెప్పాల్సిన అవసరం లేకపోయింది. ఇందిర ప్రారంభించిన సంస్కృతి కాంగ్రెస్‌ను చెదలు పట్టించడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. ఇప్పుడదే సంస్కృతి బిజెపిలో ప్రవేశించింది.

## విద్వత్తు లోంచి ...

నేను
విద్వత్తులోంచి ప్రశ్నల ముడులు విప్పి
ఉదయాలని ముస్తాబు చేస్తూ
ఒక నిర్లిప్త నిశీధిలో నుంచి
ఒక నిశ్శబ్ద విప్లవాన్ని జనింప చేశాను .
కాలానికి కళ్లెం వేసి ఆపటం ఎవడి వశం
సూర్యుణ్ణి చేతుల్లో బంధించటం
అజ్ఞాన వారధికి అంకురం వేయడమే .
నిత్యం కాలాన్ని కాగుతున్నపుడు
శ్రమ ఓ పక్క వాడిపోతున్నపుడు
ఫలితం ముక్కలవుతున్నపుడు
కన్నీళ్ల రెక్కలు తొడుక్కున్నప్పుడు
ఎర్రని సూర్యోదయాలు రెపరెపలాడుతాయి
.
కాళ్ళ కింద
కూసింత నేల కూడా పరాయిదైనపుడు
తెలియని గాలానికి చేపలైనపుడు
ఒక ప్రశ్న పదునెక్కుతుంది
ఒక ఉద్యమం తలకెక్కుతుంది
జాత్యహంకారాల అంధకారానికి
చరమగీతం వినబడుతుంది

నిప్పుల్లో కాగిన బతుకులు ఎర్రబడి
ఎరుపు రంగుల్ని ఎగరేస్తాయి
అస్తిత్వపు బాటలు దండోరా మోగిస్తాయి

బతుకున అలసిన క్షణాలు
విద్వత్తులోంచి ధ్వనిస్తాయి
ఒక నిశ్శబ్ద విప్లవంగా యుద్ధం చేస్తాయి

– గవిడి శ్రీనివాస్



# ఉపాధ్యాయ,విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి శోచనీయం

కరీంనగర్ మే 18 ప్రజాపాలన ప్రతినిధి : ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ తో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో యుఎస్పిసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న సందర్భంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నేడు జరిగిన నిరసన ప్రదర్శన లో పాల్గొన్న యుఎస్పిసి(ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ )రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు యం.రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి కడు శోచనీయమన్నారు ఓ వైపు వేలాదిగా టీచర్ పోస్టులు మరియు పర్యవేక్షకపోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరో వైపు ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడానికి సిద్ధమయ్యారు నియామకాలు చేపట్టే లోపు కనీసం పదోన్నతుల ద్వారా అయినా ఖాళీలు పూరించే అవకాశం ఉన్నా ప్రభుత్వం ఆ వైపుగా ఆలోచించడం లేదని,వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని , జి. వో 317 అమలు ద్వారా సీనియారిటీ పరంగా నష్టపోయిన వారి, భార్యా-భర్తలు,వితంతువులు మొదలగు అన్ని రకాల అప్పీళ్లు వెంటనే పరిష్కరించాలని, సర్వీస్ ప్రొటెక్షన్ తో పరస్పర బదిలీల అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ సమస్యలు పరిష్కారం కానిచో హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

యుఎస్పీసి రాష్ట్ర బాధ్యులు గోల్కొండ శ్రీధర్ గారు మాట్లాడుతూ వేతనాలలో 2 శాతం కోత విధించకుండానే ఇహెచ్ఎస్ సక్రమంగా అమలు చేయాలని ఇందుకు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. యుఎస్పిసి రాష్ట్ర బాధ్యులు కె.కిషన్ రావు మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు ఏలాంటి అడ్డంకులు లేకున్నా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు.యుఎస్పిసి మరో రాష్ట్ర బాధ్యులు మాడుగుల రాములు మాట్లాడుతూ ధనిక రాష్ట్రం అని ఊదర కొడుతూ వేతనాలు ఒకటో తారీఖున ఇవ్వకుండా 13 ,14 వ తారీఖున ఇచ్చే పరిస్థితికి ప్రభుత్వ దిగజారిందని వేతనాలు ఖచ్చితంగా ఒకటో తేదీనే ఇవ్వాలని ,అదే విధంగా సప్లిమెంటరీ బిల్లులు ఈ కుబెర్ లో పెండింగ్ లో ఉంచకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు యం.రఘుశంకర్ రెడ్డి,యుఎస్పిసి రాష్ట్ర బాధ్యులు గోల్కొండ శ్రీధర్, కొలుగూరి కిషన్ రావు,మాడుగుల రాములు,కె.నారాయణ రెడ్డి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ముల్కల కుమార్, పోరెడ్డి దామోదర్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ రెడ్డి,యం.డి.ఖలీలుద్దీన్ ,కె.నర్సయ్య గౌడ్, ఆర్.చంద్రశేఖర్ రావు,తూముల తిరుపతి, యం.బాలరాజు యుఎస్పిసి భాగస్వామ్య సంఘాల బాధ్యులు ఎస్.వేణు,బి.సురేష్, వి.బాలయ్య, ఏ.దామోదర్ ,ఎన్.బాలయ్య, సిహెచ్.రాంమోహన్, శశిధర్, కె.కిషన్ రెడ్డి, యం.రామయ్య, టి.తిరుపతి, సిహెచ్.రాజేశ్వర్ రెడ్డి, వి.రాంకిరణ్ వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## 12% రిజర్వేషన్లు గిరిజనులకు కల్పించాలని తహశీల్దార్ కు బిజెపి వినతి



జన్నారం రూరల్, మే 18, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల బిజెపి గిరిజన మోర్చ ఆధ్వర్యంలో గిరిజనులకు 12% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాహసిల్దార్ ఇట్యాల కిషన్ కు బిజెపి మండల అధ్యక్షుడు గోలి చందు బుధవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీ ఇచ్చిన కేసీఆర్ వెంటనే గిరిజనులకు 12% శాతం రిజర్వేషన్లు కల్పించాలని అయన సూచించారు, ఈ కార్యాక్రమంలో బిజెపి మండల శాఖ నాయకులు, జిల్లా యూవమేర్చ బిజేవైఎం నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ టి రిజర్వేషన్ 9.08 శాతం అన్ని రంగాలలో అమలు చేయాలి



మంచిర్యాల టౌన్, మే 18, ప్రజాపాలన : ఎస్ టి రిజర్వేషన్ 9.08 శాతం అన్ని రంగాలలో అమలు చేయాలని, రాష్ట్ర ఎస్టి మోర్చా పిలుపు మేరకు మంచిర్యాల పట్టణ ఎస్టి మోర్చా అధ్యక్షుడు కాంద్రకొండ నాగరాజు ఆధ్వర్యంలో రాజ్యాంగపరమైన హక్కు దామాషా ప్రకారం ఎస్ టి లకు 9 .08 శాతం అన్ని రంగాలలో రాష్ట్రప్రభుత్వం వాట కల్పించి అమలు చేయాలని, స్థానిక తాసిల్దార్ కు బుధవారం రోజున వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా నాయకుడు దాస్య నాయక్, మంచిర్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ కూచడి సతీష్, చిప్పరి రాజ మల్లయ్య , కొండవీటి వేణు, కార్యదర్శి సూరి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగుల రాజన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదాం మల్లేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, పట్టణ అధ్యక్షురాలు పచ్చ స్వప్న రాణి, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అర్ణకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధు మండల ప్రజల సమస్యలు ఎప్పుడు తీరుస్తారు: బిజెపి యువనేత బీపీ నాయక్



బోనకల్, మే 18 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల కేంద్రంలో మొట్టమొదటి సారిగా మండల పరిషత్ సమావేశాలకు విచ్చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తాతా మధు కి బీజేపీ యువనేత బీపీ నాయక్ ఆహ్వానం పలుకుతూ వివిధ ప్రశ్నలను సంధించారు. ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, నాయకులు వచ్చే ఎలక్షన్స్ లో సీట్ల వెంట పరిగెడుతూ పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. ఇదే సందర్భంలో అతనికి కొన్ని ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖను రాశారు. ఎమ్మెల్సీ అయిన తర్వాత మా ప్రాంతానికి మొదటిసారిగా వచ్చారు.మీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మధిర నియోజకవర్గంలో బోనకల్ మండలంలో నెలకొల్పాలన్న ఐటిఐ మరియు డిగ్రీ కాలేజీలను ఎప్పుడు తీసుకువస్తున్నారని, పోలీస్ రిక్రూట్మెంట్ పరీక్షలకు తయారవుతున్న చుట్టుపక్కల 18 గ్రామాల యువకులకు విద్యార్థులకు సాధన చేయడానికి సరైన మైదానం కానీ వ్యాయామం స్థలం కాని కేటాయించలేదని,అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టుకుంటూ ఆర్ ఓ బి బ్రిడ్జి కింద ఇన్నాళ్లు జీవనం సాగించిన చిరు వ్యాపారుల బతుకులు ఇప్పుడు బిక్కుబిక్కుమంటూ ఉన్నాయి. వారి బతుకులు రోడ్డు మీదకు వచ్చాయి. వారికి సరైన ప్రత్యామ్నాయం ఈ నిమిషం వరకైన చూపించలేదని, వాళ్ల కోసం ఏర్పాటు చేయడానికి జనతా బజార్, జనతా మార్కెట్ లకు స్థలాల కేటాయించ లేదని,గత ఏడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు అందక, కొత్త రేషన్ కార్డులు రాక కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న కూడా పంచాయతీ సిబ్బందికి ఇప్పటికీ రాని ఉద్యోగం వేతనాలు ఎన్నో నెలలుగా పెండింగ్లో ఉన్నాయని,సకాలంలో వారి వేతనాలు ఇచ్చే సౌకర్యం కల్పించాలని,కెసిఆర్ కట్టించే డబుల్ బెడ్రూం ఇల్లు కనీసం చూద్దాం అన్న కూడా కనుచూపు మేరలో కనిపించడం లేదని, మండల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అవసరం లేదని అనుకుంటున్నారా అని వారు అన్నారు. మంచి నీరు అందని గ్రామాలు, సిమెంట్ రోడ్లు లేని గ్రామాలు మండల ప్రాంతంలో చాలా ఉన్నాయని, మూడెకరాల భూమి అడగడం లేదు, దళిత బంధు అడగడం లేదు, నిరుద్యోగ భృతి అడగడం లేదు. ఇచ్చిన హామీలు కేవలం ప్రశ్నలుగానే మిగిలిపోతున్నవని, ఇన్ని సమస్యలు ఉన్నా మండల ప్రజలకు ఎందుకు అమలు కావడం లేదని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము.

## పేద విద్యార్థులకు బ్యాగులు పం0పిణీ



వైరా, మే 18 (ప్రజాపాలన న్యూస్): నిరుపేద విద్యార్థులకు ఆత్మ బంధు గ్రామీణ పేదల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెబ్బవరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు పిడతల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద, వృద్ధులు, వితంతువులకు ఆర్థిక చేయూత అందించడమే సంఘం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ సాధం రామారావు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.

## జాబ్ కార్డు ఉన్నప్రతి ఒక్కరికి పని కల్పించాలి

### ఎంపిపి అరిగెల మల్లికార్జున్

ఆసిఫాబాద్ జిల్లా మే18 (ప్రజాపాలన, ప్రతినిధి) : జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలి ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండలంలోని తుంపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకోన్నారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అని కల్పించాలని సూచించారు. కూలీలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. పల్లె ప్రగతి పనులలో అధికారులు అలసత్వం వహించకుండా ఉండాలని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంపై సమీక్షలో భాగంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పల్లె ప్రగతి పనులలో అలసత్వం వహించకుండా ఉండాలని, పనులు పకడ్బందీగా చేయడంతోపాటు నాణ్యతతో కూడి ఉండాలని తెలిపారు. అనుకున్న సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, ఎంపీడీవో శశికళ, ఏపీఓ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నాడు.

## యంపల నిరంజన్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన టిఆర్ఎస్ శ్రేణులు



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండల పరిధిలో కర్ణంగూడా గ్రామస్తులు,చర్ల పటేల్ గూడా మాజీ ఎంపీటీసీ సభ్యులు,ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ గా సేవలు అందించిన ఇబ్రహీంపట్నం మండలం తెరాస మాజీ అధ్యక్షుడు యంపల నిరంజన్ రెడ్డి ఈరోజు వారి ప్రథమవర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ శ్రేణులు,పార్టీ ప్రజాప్రతినిధులు,వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.మండల్ పార్టీ ప్రెసిడెంట్ గా సుదీర్ఘకాలంలో పార్టీకి వారందించిన సేవలు మరచిపోలేనివి అని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాజకీయాల్లో మరియు ప్రజలు సమస్యల పై పోరాట ఉద్యమంలో అత్యంత కీలక నేతల్లో నిరంజన్ రెడ్డి ఒకరు అని,ఈ ప్రాంత ప్రజలకు తన నమ్మిన వాళ్ళ కోసం,ఒక నాయకుడిగా ఓ సామాన్య కుటుంబా సభ్యులు గా ప్రజలు కార్యకర్తలు కు పెద్దన్నగా అండగా ఉంటా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి వారి కుటుంబానికి పార్టీకి విధేయుడు గా ఉన్నా మీరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని వారి సేవలు చిరస్మరణీయం అని ఈ సందర్భంగా పలువురు అతని సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల్ పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు,ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,తెరాస సీనియర్ నాయకులు ఏనుగు బుచ్చిరెడ్డి,మంకల దాసు,ఉప-అధ్యక్షులు కాలే గణేష్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు నల్లబోళ్ళమమతా శ్రీనివాస్ రెడ్డి,భర్తకి జగన్,సర్పంచ్,బల్వంత్ రెడ్డి,ఎంపీటీసీ అచన శ్రీశైలం,చెరుకూరి రవీందర్,పడాల దేవేందర్ గౌడ్,అచన బాల్రాజ్,%వా\%ి సెల్ మండల్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి పంది మైసయ్య,మంద మోహన్,బండ కుమార్,దానయ్య గౌడ్,ఏనుగు రాజేందర్ రెడ్డి యువజన మండల్ అధ్యక్షులు నిమ్మల ప్రసాద్ గౌడ్,నాయకులు జానీ పాషా,కప్పరి రాజ్ కుమార్,వై శ్రీనాథ్ రెడ్డి,వై రవీందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,పి మహేష్ మహారాజ్,మంగ ఐలేష్,హరి ప్రసాద్ గౌడ్,ప్రేమ్ కుమార్,ఆవుల ప్రశాంత్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, వై శ్రీకాంత్ రెడ్డి,మహిపాల్ రెడ్డి తెరాస శ్రేణులు,బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ





బోనకల్ ,మే 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గార్లపాడు లో ఇద్దరు దివ్యాంగులకు ఇండియా క్రిస్టియన్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వీల్ చైర్స్ పంపిణీ చేశారు,అర్హులైన ప్రతి ఒక్కరికి వీల్ చైర్స్ అందజేస్తామని నిర్వాహకులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐ.సి.యం నాయకులు రెబ్బవరపు జెస్సీ పాల్, ఖమ్మం జిల్లా డి.ఎల్ శామ్యూల్ రాజు,మొండితోక అశోక్,మోహన్ కృష్ణ బోనకల్ మోహన్ జ్యోతి న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోన్ యాప్స్ పట్ల జాగ్రత్త వహించాలి

### ఇంచార్జ్ డీసీపీ అఖిల్ మహజన్ ఐపిఎస్



మంచిర్యాల టౌన్, మే 18, ప్రజాపాలన : లోన్ యాప్స్ పట్ల ప్రజలను అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని మంచిర్యాల ఇంచార్జి డీసీపీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు . ఈ యాప్ల విషయంలో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ సందేశాల్లో వచ్చే లింక్లను ఓపెన్ చేయవద్దని.యాప్ల ద్వారా మోసపోయినవారు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని సూచించారు.ఆన్లైన్ మోసాలు క్రమంగా పెరుగుతున్నాయి అని లోన్ యాప్ ల మాయలో పడొద్దని సూచించారు. చాలా యాప్లు ఫోన్ ద్వారా రుణాలను అందిస్తూ అవసరమైన వ్యక్తులు వారి పరిచయాలను యాక్సెస్ చేయడానికి అనుమతులను అనుమతించడం ద్వారా అంగీకరిస్తారు. వారు అధిక వడ్డీ రేటును వసూలు చేస్తారు, ఎవరైనా తిరిగి చెల్లించడంలో విఫలమైతే ఆలస్యం చేస్తే, వారు తమ కాంటాక్ట్లందరినీ సంప్రదించడం మెసేజ్ చేయడం ద్వారా వేధించడం ప్రారంభిస్తారు అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే లోన్ యాప్స్ నుంచి రుణాలు తీసుకున్నవారిని వేధింపులకు గురిచేయడంతో పాటు భయపెడుతూ. అధికంగా వడ్డీ వసూలు చేస్తున్నారని హెచ్చిరించారు.

## ఆర్టీసీ బస్సులు యధావిధిగా నడపాలని జగ్గయ్యపేట డిఎంకు వినతి పత్రం



బోనకల్, మే 18 ప్రజా పాలన ప్రతినిధి: టి ఎస్ ఆర్ టి సి వారి నిర్లక్ష్య వైఖరితో ఏపీఎస్ఆర్టీసీ జగ్గయ్యపేట డిపో నుండి జగ్గయ్యపేట వైరా నడిచే బస్సు సర్వీసులను ఆపివేయాలని ఆదేశించిన నేపథ్యంలో బుధవారం రోజున వైరా నియోజకవర్గ శాసనసభ్యులు ఎల్ రాములు నాయక్ ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసులను నిలుపుదల చేయకుండా యదావిధిగా నడపాలని జగ్గయ్యపేట డి ఎం కు రిప్రజెంటేషన్ ఇచ్చినారు. ఎమ్మెల్యే రాములు నాయక్ ఇచ్చిన రిప్రజెంటేషన్ లేఖను బుధవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ జగ్గయ్యపేట డిపో మేనేజర్ను కలిసి అందజేశారు. అలాగే జగ్గయ్యపేట డిపో బస్సులు మండల కేంద్రంలో గల బస్టాండ్ కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ,ప్రముఖ వ్యాపారవేత్త తుమ్మలపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశ శివకు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



బోనకల్ ,మే 18 ప్రజా పాలన ప్రతినిధి: రైలు ప్రమాదంలో ఇటీవల మరణించిన ఆళ్ళపాడు బీజేపీ యువ మోర్చా గ్రామ ప్రధాన కార్యదర్శి చెన్నకేశ శివ దశ దిన కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గేల్లా సత్యనారాయణ వచ్చి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గేల్లా సత్యనారాయణ మాట్లాడుతూ దయచేసి యువకులు ఆలోచించాలని జీవితం చాలా విలువైనది తొందరపడి ఏ నిర్ణయాలు తీసుకోకూడదని, తల్లిదండ్రులకు పుత్రశోకం మిగలకూడదని రాబోయే రోజులన్నీ యువకులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవి, మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుమన్ బాబు ,యువ మోర్చా మండల అధ్యక్షులు కలసాని పరుశురాం, యువనేత బి పి నాయక్ ,కిసాన్ మోర్చా మండల కార్యదర్శి దొంతబోయిన సురేష్, ఆళ్ళపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు దొంతుబోయిన వెంకటరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి తమ్మారపు లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి రాంబాబు, గ్రామ యువ మోర్చా అధ్యక్షుడు తమ్మారపు ప్రవీణ్, తెల్లబోయిన కొండలరావు, షేక్ హుస్సేన్ ,ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రిజర్వేషన్ పెంపుకై తాసిల్దార్ కు వినతి పత్రం : భారతీయ గిరిజన మోర్చా నాయకులు



బోనకల్, మే 18 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మండల కేంద్రంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశానుసారం, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్ సూచన మేరకు మోర్చా మండల అధ్యక్షుడు భూక్య సైదా ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు వీరపనేని అప్పారావు అధ్యక్షతన స్థానిక తహసీల్దార్ కి గిరిజన రిజర్వేషన్ పెంపు కొరకై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ 12% వెంటనే పెంచాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామన్న మాటలు నమ్మబలికి గిరిజన ఓటు బ్యాంకును వాడుకొని అత్యంత దారుణంగా గిరిజనులను మోసం చేస్తున్న పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి అని, మైనార్టీ రిజర్వేషన్ తో గిరిజన రిజర్వేషన్ ను ముడిపెట్టి, అది తప్పు, చట్టబద్ధమైన విషయం కాదని, రాజ్యాంగ వ్యతిరేకమని తెలిసి కూడా కేంద్రానికి తీర్మానం చేసి పంపించడం అనేది యావత్ గిరిజన జాతికి కేసిఆర్ చేస్తున్న అతి పెద్ద మోసం అని దీన్ని గూర్చి గిరిజన సోదరీ సోదరులు ఆలోచిస్తున్నారు. కెసిఆర్ మోసాన్ని అర్థం చేసుకున్నారని, రాబోయే రోజుల్లో కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.ఇకనైనా ప్రత్యేక గిరిజన రిజర్వేషన్ బిల్లు చేసి తీర్మానాన్ని కేంద్రానికి పంపిస్తే ఎలాంటి ఆటంకాలు లేకుండా రిజర్వేషన్ పెంపొందించే అవకాశాన్ని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి తీసుకుంటారన్న హామీను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జంపాల రవి, యువ మోర్చా మండల అధ్యక్షులు కలసాని పరుశురాం, పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు తదితర నాయకులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| కోట శివకుమార్ | - | లక్సెట్టిపేట | - | 9849451367 |


## వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్న బిజెపి నాయకులు



మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన) : జవహర్ నగర్ లో దాదాపు 6 సంవత్సరాలుగా ప్రధాన రహదారి విషయంలో శిలాఫలకాలకే పరిమితమైన అధికార టిఆర్ఎస్ నాయకులు, అధికారులు.ఇకనైనా కళ్ళు తెరచి 100 ఫీట్ల రోడ్డు వెంటనే పూర్తి చేయాలని.. నిరసనగా మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ ల దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది2017లో జవహర్ నగర్ ప్రధాన రహదారి వేస్తామని ని టిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు వేసిన శిలాఫలకం. ఇప్పుడు 2021లో జవహర్ నగర్ ప్రధాన రహదారి వెస్తామని సంవత్సరం కింద శిలాఫలకం వేసిన మంత్రి మల్లారెడ్డి.కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే. నోరు తెరిస్తే 25 కోట్లు, 50 కోట్లు అని చెప్పడమే తప్ప ఇప్పటికీ శిధిలావస్థకు చేరుకున్న శిలా ఫలకం మరియు జవహర్ నగర్ ప్రధాన రహదారి. రోడ్డుపై ఎన్ని యాక్సిడెంట్లు జరిగినా దుమ్ము ధూళితో ప్రజలు వాహనదారులు, దుకాణదారులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని మంత్రి మల్లారెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు.. నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

## వాసిరెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



మధిర మే 18 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపిన న నాయకుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాడంబరుడు, స్వార్థపరుడు, మధిర పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు, ప్రజా వైద్యశాల స్థాపించి, సుదీర్ఘ కాలంగా వైద్య సేవలందిస్తూ, రాజకీయంగా తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు, మధిర నియోజకవర్గ ప్రజలకు, పార్టీకి అండగా ఉంటూ, పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ సేవ చేస్తూ, ఎందరో రాజకీయ మహానుభావుల మన్ననలు అందుకున్న, తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గ ఇంచార్జ్.డాక్టర్ రామనాథంణలకువాసిరెడ్డి రామనాథం 61వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.తెలిపిన పలువురు ప్రముఖుల్ను రాజకీయ నాయకులుయమల్లాది హనుమంతరావు మధిర టౌన్ తెలుగుదేశం మండల పట్టణ అధ్యక్షుడు కిషోర్ మిర్యాల రమణగుప్తా పుల్లారావు స్నేహ అండ్ ప్రజా పాలన చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస రావు కాకతీయ కమ్మ సామాజిక వర్గం గడ్డం రమేష్ శ్రీనివాస్ నాగార్జున టిఆర్ఎస్ నాయకులు మొండి తోక సుధాకర్ టిడిపి నాయకులు అభిమానులు అఖిలపక్ష నాయకులు వాసిరెడ్డి కుటుంబానికి అభినందనలు తెలిపిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.

## పిఎసిఎస్ అభివృద్ధి పనుల కోసం సమావేశం



జన్నారం రూరల్, మే 18, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల పిఎసిఎస్ చింతగూడ అదర్యంలో వరి కోనుగోలు కేంద్రంలో ఒక బస్తాకు నాలుపై కిలోల తూకం వేయ్యలాని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తూకం వేయాలని పిఎసిఎస్ చింతగూడ కమిటీ సమావేశంలో బుదవారం నిర్ణహించుకోన్నారు, వరి దాన్యం కోనుగోలు కేంద్రం తూకంలో రైతులకు మ్మోసం చేయకూడదని వారికి సహకారించాలకోన్నారు, ఈ సమావేశంలో పిఎసిఎస్ చింతగూడ పరిధి చూట్టూ ప్రక్కల కంపోండ్ వాల్ నిర్మాణం కోసం తీర్మానము చేసుకోవడం జరిగింది, అదేవిధంగా పిఎసిఎస్ చింతగూడ అదర్యంలో తపాలపూర్ చెక్ పోస్ట్ వద్ద పెట్రోల్ బంకుకు ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందని అందులో బాగంగా పెట్రోల్ బంకు చూట్టూ కంపోండ్ వాల్ కు తిర్మాణం చేసుకోవడం జరిగింది, ఒక వారంలో పిఎసిఎస్ చింతగూడ పెట్రోల్ బంకు పని మ్మోదలు చేయడం జరుగుతుందనికొన్నారు, ఈ సమావేశంలో పిఎసిఎస్ చింతగూడ చైర్మన్ నాసాని రాజన్న, వైస్ చైర్మన్ విజయ దర్మా, సిఇఓ, డైరెక్టర్, పిఎసిఎస్ చింతగూడ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను కలిసి వినతి పత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం నేతలు



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి :పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలో 3852 మంది ఉపాధి పని చేస్తున్నారు. 6 వారాలు అయినా కూలీలకు డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో ఉపాధి హామీ పని చేస్తున్నన సరైన టైమ్ కు డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని విస్మరిస్తు 2021-22 బడ్జెట్లో ఉపాధి హామీ కి 73 వేల కోట్లు కేటాయిస్తే 2022-23 బడ్జెట్లో 50 వేలు నిధులు కేటాయించి 23 వేల కోట్లు నిధులు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం లో కూలీలకు 40 రూపాయలు సమ్మర్ అలవెన్స్, 5 కిలోమీటర్ల దూరంలో పని చేస్తే ప్రయాణ ఛార్జీలు 20 రూపాయలు మరియు గడ్డపార డబ్బులు ఇవ్వడం లేదు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు లేవు ఎండ తీవ్రత తట్టుకోవడానికి టెంట్లు వంటి సౌకర్యాలు కల్పించాలి కానీ ఇవేవీ కల్పించకుండా కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధిహామీ పనిదినాలు 200 రోజులు పెంచి దినసరి కూలీ 600 రూపాయలు ఇవ్వాలి. ఫీల్డ్ అసిస్టెంట్లను విధులోకి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, నాయకులు సామెల్,బుగ్గరాములు, లింగస్వామి, యాదగిరి, నర్సింహ, విజయమ్మ, స్కైలాబ్, ఉమా, లావణ్య, శ్రీనివాస్, బిక్షపతి, మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మధిర పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం



మధిర మే 18 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ కార్యాలయం లో బుధవారం నాడు కౌన్సిల్ సమావేశంలో లో మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొండితోక లత, అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు ఈ నెల 20 నుండి జూన్ 5 వరకు జరుగు పట్టణ ప్రగతి కార్యక్రమము సందర్భముగా దిశ నిర్దేశం చేయడం, ఏ ఏ వార్డులలో సమస్యలు ఉన్నాయి, వార్డులలో చెయ్యవలసిన అభివృద్ధి పనులు గుర్తించి పట్టణ ప్రగతిలో చేయించుకోవాలని చైర్ పర్సన్ సూచించినారు.ఈ సమావేశము నందు మునిసిపల్ కమీషనర్ రమాదేవి, మునిసిపల్ ఇంజనీర్ వై.నరేష్ రెడ్డి మరియు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహంతో ఆనందంగా ఉండాలి

**సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 18 మే ప్రజాపాలన :అమ్మవారి అనుగ్రహంతో ఆనందంగా ఉండాలని సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ ఆకాంక్షించారు. బుధవారం సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ వారి స్వగ్రామం ధారూర్ మండలం కేరెల్లి గ్రామంలో లిమపోచమ్మ ఆలయ 12వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, బోనం ఎత్తుకొని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి నూతన చేరికలు



జన్నారం రూరల్, మే 18, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీలో నూతనంగా రైతు కూలీ సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంలో కొన్ని సంవత్సరాలు నుండి భాద్యతలు నిర్వహించిన మహమ్మద్ రహీం, మండల బీఎస్పీ పార్టీ లో గత సంవత్సరము నుండి మండల నాయకులుగా పదవి నిర్వహించిన నేడు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ , మండల ప్రధాన కార్యదర్శి ఫసిఉల్ల , పట్టణ అద్యక్షుడు దుమాల్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు, ఈ సందర్భంగా వారు బుదవారం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డి పాలనలో కార్మికులకు, రైతులకు, కర్షకులకు, మేలు జరిగిందని, నేడు కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు జరుగుతుందని పూర్తి నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ వుందని అన్నారు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చి తీరుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అంబడిపెల్లి మహేష్ , మండల కార్యదర్శి లకావత్ తిరుపతి, వార్డ్ నెంబర్ గంగన్న యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు దుమ్మల ప్రవీణ్, బచ్చుల శివ, పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్. కె.సంజయ్ కుమార్



రాయికల్, మే 18( ప్రజాపాలన ప్రతినిధి ): రాయికల్ మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్.కె. సంజయ్ కుమార్ పాల్గొని రాయికల్ మండలంలో వివిధ గ్రామాలు మరియు పట్టణంలోని 59 మంది లబ్ధిదారులకు 18 లక్షల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 14 మంది ఆడబిడ్డలకు 14లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం పట్టణంలోని 8వ వార్డు లో టి .యు.ఎఫ్.ఐ.డి సి. 40లక్షల నిధులతో నిర్మించిన కూరగాయల మార్కెట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మార్కెట్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మెన్ మోరహనుమాన్లు, మండల జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు అశ్విని జాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాక్స్ చైర్మన్, ఏ.ఎం.సి చైర్మన్, డైరెక్టర్లు, పట్టణ వార్డు కౌన్సిలర్లు తుర్గ శ్రీధర్ రెడ్డి,అనిల్, మహేందర్, సాయి, మహేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొలశ్రీనివాస్ మండల కార్యదర్శి తలారిరాజేష్ టిఆర్ఎస్ మండలయూత్ ప్రెసిడెంట్ ఎలిగేటిఅనిల్ టిఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మోరరామ్మూర్తి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

ఆ సమయంలో అమ్మ, తాత కలిసి మల్యాల సంబంధం ఏదో చూశారు. సంబంధం ఖాయం చేశారు. అప్పటికి నాదగ్గర ఉన్న డబ్బంతా పెళ్ళికోసం ఖర్చు చేశాను. కానీ, అటు పెళ్ళి జరిగిందో లేదో నెలలోనే పెళ్ళి విడాకులయింది. మా అన్నకు ఏదో ఉబ్బు రోగం ఉందని ఎవరో అన్నారట. పెళ్ళయి తల్లిగారింటికి వెళ్ళిన తర్వాత మళ్ళీ మా యింటికి రాకుండానే విడాకులు తీసుకున్నారు. ఇలా ఖర్చు తప్పలేదు. అమ్మకు మళ్ళీ ఏడుపు తగ్గలేదు. మా మేనమామే అలా ప్రచారం చేశాడని అమ్మ తిట్టుకుంటు ఏడిచింది. నేనెందుకు చేస్తనే అని మా మామ సముదాయించేవాడు. మా తాత, అమ్మమ్మ ఇలా జరిగిపోయినందుకు చాలా బాధపడ్డారు. రాజనర్సయ్య బాపన్న దాంతో చాలా మనస్సు రోసిపోయింది. మళ్ళీ బొంబాయికి వెళ్ళిపోయాడు. ఇలా మా అన్న జీవితమంతా కష్టాలపాలే. ఎన్నడూ సుఖపడింది లేదు.

***ప్రైవేట్ స్కూలు ప్రారంభించిన తమ్ముడు గోపాల్:***

అప్పటికి తమ్ముడు గోపాల్ ఇంటర్మీడియట్ ఫస్ట్ బ్యాచ్ చదువుతున్నాడు. వేసవి సెలవుల్లో బీడీలు చేస్తే డిగ్రీ చదివించటానికి నేను డబ్బులు ఇస్తాను అని చెప్పాను. కాని తమ్ముడు గోపాల్ ఆటకోయిల తనంతో, అమ్మ చేసే గారాబంతో బీడీలు చేయలేదు. నేను ఫీజు కట్టను అని చెప్పాను. దాంతో తమ్ముడు వంజరివాడ, వైశ్యుల ఇళ్ళమధ్య చెట్ల రమణయ్య ఇంటి ఆవరణలో ప్రైవేటు స్కూలు ప్రారంభించాడు. అదే సమయంలో ఇట్టె ప్రభాకర్ ఆ సమీపంలోనే సరస్వతి విద్యానికేతన్ అనే పేరుతో స్కూలును ప్రారంభించాడు. రెండు స్కూళ్ళ మధ్యన పోటీ బాగా ఉండేది. మరోవైపు గీతా విద్యాలయం ప్రైవేటు స్కూలు పుంజుకున్నది. అందులో తమ యాజమాన్యం లేకపోవడం, గీతా విద్యాలయాన్ని స్వంతంగా ప్రైవేటు స్కూలుగా నడుపుకోవడం ఆర్ఎస్ఎస్ ప్రముఖులకు బాగా అనిపించలేదు. దాంతో వైశ్య ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యే కాసుగంటి లక్ష్మీనరసింహారావు కొడుకైన కాసుగంటి సుధాకర్‌రావు తదితరులు కలిసి మా ఇంటి పక్కన సరస్వతి విద్యామందిర్ అనే పేరిట మరో స్కూలు ప్రారంభించారు. అదే సమయంలో రేడియంట్ ఇంగ్లీషు మీడియం స్కూలు ప్రారంభించాడు. అందులో 'మంటలు' ప్రభాకర్‌గా ప్రాచుర్యం పొందిన సిహెచ్.వి. ప్రభాకర్‌రావు కొత్తగా ఉద్యోగంలో చేరాడు. అలా ఆ కాలంలో ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేటు స్కూళ్ళకు విద్యార్థులను పంపడం బాగా పెరిగింది. తమ్ముడు గోపాల్ స్కూల్లో తమ్ముడు క్లాస్‌మేట్ వడ్లకొండ వెంకటరమణ కూడా పని చేస్తుండేవాడు. 150కి పైగా విద్యార్థులతో కానిగి బడి చక్కగా నడుస్తుండేది. అలా స్వయం పోషకంగా తమ్ముడు గోపాల్ ఎదుగుతూ వచ్చాడు. తనకు తాను నిర్ణయించుకొని ఎదగడం చాలా సంతోషం కలిగింది. ఆ తర్వాత ఇది చాలదని ఐసిడబ్ల్యుఎ చేద్దామని తన చిన్ననాటి క్లాస్‌మేట్ అయిన అడ్వకేట్ అనుమల్ల భీమన్నతో చర్చించేవాడు.

***ఆదిలాబాద్ డిఎస్‌సి సెలక్షన్:***

ఆదిలాబాద్ జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యోగ ఖాళీల ప్రకటన వచ్చింది. కరీంనగర్, వరంగల్ జిల్లాలవాళ్ళు వందలాది మంది అప్లయ్ చేశారు. ధర్మపురి నుంచి చాలామందిమి అప్లయ్ చేశాము. జై తెలంగాణ, జై ఆంధ్రా ఉద్యమాల తర్వాత ప్రజా ప్రతినిధుల ప్రభుత్వాన్ని రద్దు చేసి కొంతకాలం గవర్నర్ పరిపాలన పెట్టడం జరిగింది. ఆ సమయంలో హరీశ్చంద్ర సరిన్ అనే గవర్నర్ సలహాదారు నేతృత్వంలో హాఫ్ ఎ మిలియన్ జాబ్ స్కీమ్ పెట్టి వేలాదిమందిని ఉద్యోగాల్లోకి తీసుకున్నారు. 1967 నుండి ఉద్యోగాలు రాకుండా మిగిలిపోయినవారు ఎందరో 1973 ఆగష్టు నుండి ప్రారంభమైన ఈ నియామకాల్లో ఉద్యోగాలు సంపాదించుకున్నారు.

***హాఫ్ ఎ మిలియన్ జాబ్ స్కీమ్:***

ఈ ఉద్యోగ పరంపరలో నా చిన్ననాటి మిత్రులు ఎందరో ఉద్యోగాలకు ఎక్కారు. 12వ తరగతి, ఇంటర్మీడియట్, ఎస్‌జిబిటి పాసైనవారికి నెలకు 125 రూపాయల జీతం. డిగ్రీ పాసైనవారికి 150 రూపాయల జీతం. కాన్సాలిడేటెడ్ పేమెంట్‌మీద తీసుకున్నారు. ఫెయిల్ అయినవారికి ఆర్టీసి కండక్టర్‌గా ఉద్యోగాలు వచ్చాయి. మరికొంతమంది జగిత్యాల, ధర్మపురి, పోచంపల్లి క్యాంపులలో క్లరికల్ ఉద్యోగాలు సంపాదించుకున్నారు. చిన్ననాటి క్లాస్‌మేట్ ఆర్ గంగాధర్ ధరూర్ క్యాంపులో ట్రేసర్‌గా, డ్రాఫ్ట్స్ మన్‌గా ఉద్యోగంలో చేరాడు. మ్యానపురి రాజనర్సయ్యకు గోదావరిఖని సమీపంలో జనగామ అనే గ్రామంలో అపాయింట్‌మెంట్ ఆర్డర్ వచ్చింది. అంత దూరం ఎవరు పోతారని అలిగారు. కానీ, అందరితోపాటు వెళ్తే మంచిది అని బయలుదేరాడు. బట్టలషాపు మూసివేయకుండ తండ్రి ఊర్లు తిరిగి వచ్చిన తర్వాత కూర్చుండేవాడు. కొంత కాలానికి బట్టల షాపు తీసేయక తప్పలేదు. గోదావరిఖని సమీపంలోని జనగామ అనే ఊరే ఆ తర్వాత గోదావరిఖనిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఏడేళ్ళ తర్వాత రాజనర్సయ్య అక్కడినుండి మెట్‌పల్లి తాలూకాకు బదిలీ చేయించుకున్నాడు. హాఫ్ ఎ మిలియన్ జాబ్ వల్ల ప్రజల జీవితాల్లో ఎంత గొప్ప మార్పు వచ్చిందో 'స్మృతి' (వెనుకట ఏముండె) కథలో చిత్రించాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలోని సమస్యలను టోల్ ఫ్రీకు ఫిర్యాదు చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 18 మే ప్రజాపాలన :యాసంగి వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాల మౌలిక సదుపాయాలతో జిల్లాలో 111 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఏటువంటి సమాచారం కావలసివచ్చినా లేదా ఏవైన సమస్యలు ఉన్నా జిల్లా పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన 9063373379, 9791151865, 6305725220 టోల్ ఫ్రీ నెంబర్ లకు ఫోన్ చేసి రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## యువతరం కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నిరంతర తపన



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి:యువతరం బాగుకోసం ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిరంతరం తపనపడుతున్నారని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ శ్రీ సత్తు వెంకట రమణ రెడ్డి అన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఆయన ఫౌండేషన్ కార్యదర్శి జెర్కొని రాజు ,ఎంపిటిసి ల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి తో కలిసి స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ఎంకేఆర్ ఫౌండేషన్ యువతకు వెన్నుదన్నుగా నిలబడుతుంది అని చెప్పారు. ఉద్యోగం సాధించి యువతకు మార్గదర్శులు గా నిలబడాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ కోశాధికారి పాతురి రాజేష్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు నాని, కొంకణి విజయ్ కుమార్,శివారెడ్డి, శ్రవణ్, పవన్ ,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి అధిక మొక్కల సాంద్రత పెరగాలి

**జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్**



వికారాబాద్ బ్యూరో 18 మే ప్రజాపాలన :పత్తి అధిక మొక్కల సాంద్రత విధానం ద్వారా ఓకేసారి ప్రత్తిని తీసేందుకు దోహద పడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశమందిరంలో ప్రత్తి అధిక మొక్కల సాంద్రత విధానం పై ఎడిఏ లు, మండల వ్యవసాయ అధికారులు , విస్తరణాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ ప్రత్తి అధిక మొక్కల సాంద్రత విధానం ద్వారా ఓకేసారి ప్రత్తిని తీయడానికి అనుకూలమే కాకుండా పంట సాగు 130 నుండి 140 రోజులలోనే పంట చేతికి వస్తుందని అన్నారు. అధిక మొక్కల సాంద్రత విధానం ద్వారా రెండవ పంటను వేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్.సి.హెచ్ 665 బిజీ-%××% రకం వంగడం ద్వారా అధిక మొక్కల సాంద్రతతో పాటు అధిక దిగుబడి కూడా వస్తుందని అయన తెలిపారు. జూన్ నుండి జూలై మొదటి వారంలోపల వంగడాలను విత్తుకోవాలన్నారు. ఈ విత్తనాలు నాటేందుకు తేలికపాటి భూములు అనుకూలంగా వుంటాయని తెలిపారు. ఎకరాకు సుమారు 26 వేల మొక్కలు వస్తాయని అన్నారు. జిల్లాలో ఈ విధానం ద్వారా 500 ఎకరాలు సాగుచేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలో సాగు చేసే క్రమంలో రాశీ సీడ్స్ వారు పూర్తి సహకారం అందించేందుకు ముందుకు రావడం జరిగిందని డిఏవో తెలిపారు. ప్రత్తి అధిక మొక్కల సాంద్రత సాగు విధానపై రాశీ సీడ్స్ ఆల్ ఇండియా కోఆర్డినేటర్ నవీన్ కుమార్ గౌడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిఏ లు స్వరూప రాణి, రమాదేవి, డివిజన్, మండల స్థాయి అధికారులు, విస్తరణాధికారులు, రాశీ సీడ్స్ ప్రతినిధి నగేష్ పాల్గొన్నారు.

## పోల్కంపల్లి గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని సర్పంచ్ చెరుకూరి అండాలు గిరి

ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి:గ్రామాభివృద్దే లక్ష్యంగా తామంతా కృషి చేస్తున్నట్లు పోల్కంపల్లి సర్పంచ్ చెరుకూరి అండాలుగిరి అన్నారు.బుధవారం గ్రామంలోని పలు వార్డులో సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీడీఓ క్రాంతికిరణ్, ఎంపీటీసీ మంగ రవీందర్,పాలక వర్గంతో కల్సి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెరుకూరి అండాలుగిరి మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం తామంతా సమిష్టిగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. వీధిదీపాలు,అంతర్గ మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి సకారంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మిడి జంగారెడ్డి, వార్డు సభ్యులు పి స్వరూప, పి బాలకిషన్,కె. శోభ,ఎన్.యాదగిరి రెడ్డి, వి. మల్లమ్మ, సి. మహేందర్ రెడ్డి ఏపీఓ లలిత, ఈసీ విమల , టీఏ పద్మా తదితరులు పాల్గొన్నారు.

## సేవా సదనం లో అన్న దానం





మధిర మే 18 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక వసంతమ్మ మానసిక వికలాంగ కేంద్రం లో పిల్లలకు నందిగామ నివాసి హై కోర్ట్ సీనియర్ న్యాయవాది దివంగత పాస్టర్ తాటి శశిధర్ జ్ఞాపకార్ధ సందర్భంగా ప్రముఖ సామజిక సేవకులు లంకా కొండయ్య, ట్రైబల్ ఏవంజలిస్ట్ రాష్ట్ర డైరెక్టర్ పాస్టర్ ఎన్. బాబురావు ఆధ్వర్యంలో శశిధర్ కుటుంబికులు బ్యాంక్ ఉద్యోగి శ్రీ తాటి శ్రీధర్, హైదరాబాద్ యాడ్ ఏజెన్సీ నిర్వాహకులు నర్సింహారావు, చిలుకూరి శ్రీనివాస రావు, శశిధర్ సతీమణి లక్ష్మి, కుమారుడు హర్ష వర్ధన్ చేతులు మీదుగా అన్న దానం జరిగింది అదే విధంగా మండలం లో వున్నా ముగ్గురు వితంతువు మహిళలకు దీర్ఘ కాలక అనారోగ్యం తో బాధ పడుతున్న కుటుంబికులుకు ఒక నెలకు సరిపడా నిత్య అవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు షీలా అన్న దానం చేసిన నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవా సదానం సిబ్బంది నారి కుమార్, కరుణ, సన్నీ, ఆదర్ష, యశశ్రీ, సంధ్య పాల్గొన్నారు.

## అక్రమ నల్లమట్టిని అడ్డుకున్న యువజన కాంగ్రెస్



నాగర్‌కర్నూల్, ప్రజాపాలన ప్రతినిధి:నాగర్‌కర్నూల్ జిల్లా మంగనూరు గ్రామంలో చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తూ లక్షలు దండుకుంటున్న తెరాస నాయకులను ప్రశ్నించి వారిపై తిరగబడ్డ రైతులపై, యువకులపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించడం జరిగింది. విషయం తెలుసుకున్న నేషనల్ కాంగ్రెస్ యువజన ఇంఛార్జి అలవరు కృష్ణ గారు మరియు స్టేట్ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి శివసేన రెడ్డిగారు పరామర్శించి వారిపై అక్రమ కేసులు కొట్టివేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారికి విన్నతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల మండల యూత్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ గారు,మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ కావేటి తరుణ్ గారు మరియు కాంగ్రెస్ యువకులు పాల్గొన్నారు.

## గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలనిఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించిన వైరా బీజేపీ నాయకులు



వైరా. ప్రజాపాలన ప్రతినిధి:భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చా వైరా టౌన్ అధ్యక్షులు వాంకుడొతు శ్రీను ఆద్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజనులను చిన్న చూపు చూస్తూ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయకుండా గిరిజనులను మోసం చేస్తోందని ఆరోపించారు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ గారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 8ఏళ్ళు కావొస్తున్న గిరిజనులకు 10శాతం రిజర్వేషను కల్పించకపోవడం గిరిజనులంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత చిన్న చూపో ఆర్థమవుతుంది అన్నారు దీని వల్ల గిరిజన బిడ్డలు విద్య,ఉపాధి,ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారు అని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం 10శాతం రెజర్వేషన్ అమలు చెయ్యక పోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గిరిజనుల ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం అని గిరిజనులందరిని ఏకం చేసి మీకు పెద్ద గుణపాఠం చెప్తాం అని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు ఆలే భద్రయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ గిరిజన మోర్చా అధ్యక్షులు వాంకుడొతు శ్రీను వైరా పట్టణ ప్రధాన కార్యదర్శులు మనుబోలు వెంకట కృష్ణ,పాపగంటి నరేష్ యువమోర్చా అధ్యక్షులు పిల్లి వెంకట సతీష్ కార్యదర్శి కొమ్ము విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ జామెంట్రీ బాక్స్ లు అందజేసిన టిఆర్ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి రాజ్ కుమార్




ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి:ఈనెల 23నుంచి పదోతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ లో పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్ లు పెన్నులు, టపరిక్ష సామగ్రినిఊఅందజేసిన టిఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, పదోతరగతి అనేది మొదటి మెట్టులాంటిది అని, నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదువుకొని మంచి మార్కులతో పాస్ కావాలని సూచించారు.ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాస్తే అనుకున్న ఫలితాలు సాధించవచ్చున్నారు , ఉత్తమ ఫలితాలు సాధించి గురువులకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుక రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పంది మహేందర్, సీనియర్ నాయకుడు వర్కలా శివరాజ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వల్లవోజు తిరుమల్ ,పంది ప్రకాష్, ఆకుల శ్రీనివాస్, పంది చరణ్, సౌనిత్, ధోని, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు షాప్ కట్టర్ గ్రాస్ కట్ చేసే మిషిన్లు పంపిణీ



ఇబ్రహీంపట్నం మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి :బుదవారం రోజు కందుకూరు మండలం రాచులూర్ గ్రామంలో పశువుల దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకి షాప్ కట్టర్ గడ్డి కట్ చేసే మిషన్లు ఆకులమైలారం మీరు ఖాన్ పేట రైతులకి పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు మండల ఎంపిపి మంద జ్యోతి పాండు జడ్పిటిసి బొక్క జంగా రెడ్డి రాచులూర్ సర్పంచి శ్రీనివాస్ చారి మరియు నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి సుద్దుల నరసింహ వెటర్నరీ డాక్టర్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## యంగ్ హీరోయిన్ ని క్వీన్ బలి పెడుతోందా?



క్వీన్ కంగన రనౌత్ నటించిన యాక్షన్ ప్యాక్డ్ మూవీ ధాకడ్ ఈనెల 20న విడుదలవుతున్న సంగతి తెలిసిందే. తన సినిమాని ప్రమోట్ చేసుకునేందుకు ఇప్పటికే బాలీవుడ్ మాఫియాని నటవారసుల్ని మీడియా వేదికలపై అదే పనిగా కెలుకుతోంది కంగన. ఇంతకుముందు కపిల్ శర్మ షోలో బాలీవుడ్ బింబోస్ అంటూ లైగర్ బ్యూటీ అనన్యా పాండే పై వ్యంగ్యంగా స్పందించింది. అనన్య తరహాలోనే తన నాలుకతో ముక్కును తాకే విద్యను లైవ్ లో ప్రదర్శించింది. ఇలా చేసిన హీరోయిన్ బింబో అంటూ సెటైర్ వేసింది. ఇది ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమారంగా మారింది. కంగన తన సినిమాని ప్రమోట్ చేసుకునేందుకు ఎంతకైనా తెగిస్తుందని ఇలా ఒక యువనటి జీవితంతో ఆడుకుంటోందని కూడా ఆవేదన వ్యక్తమవుతోంది. కొందరు క్వీన్ కి మద్ధతునిస్తే మరికొందరు అనన్య పాండేకు మద్ధతుగా నిలుస్తున్నారు. ధాకడ్ ఓన్లీ ఫర్ అడల్ట్ఈరోజు కంగన ధాకడ్ సెన్సార్ స్క్రీనింగ్ జరిగింది. సినిమాకు 'ఎ' సర్టిఫికెట్ లభించింది. సినిమా నిడివి 2 గంటల 10 నిమిషాలు కానీ పెద్దార్ రోడ్ లోనికార్యాలయానికి సమర్పించిన తుది డ్రాఫ్ట్ నుండి ఏదీ తొలగించలేదని సమాచారం. ఈ కంగనా రనౌత్–అర్జున్ రాంపాల్ చిత్రంలో యాక్షన్ పుష్కలంగా ఉందని రక్తపాతానికి కొదవేమీ లేదనేది టాక్. అందుకే సెన్సార్ బృందాన్ని యు/ఎ రేటింగ్ ఇవ్వకుండా ప్రేరేపించిందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మేకర్స్ సినిమా ప్రవాహానికి అంతరాయం కలిగించకూడదనుకున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. ధాకడ్ నిర్మించిన సోహైల్ మక్లాయ్ ఈ వార్తలను అధికారికంగా ధృవీకరించారు. ఎ- సర్టిఫికెట్ వచ్చినందుకు నేను నిరాశ చెందలేదు అని ఆయన అన్నారు. అవును మేము ధాకడ్ కోసం %ూ% సర్టిఫికేట్ పొందాము. సినిమాలో చాలా యాక్షన్ ఉంటుంది కాబట్టి నేను ఇది ముందే ఊహించాను అని తెలిపారు. ధాకడ్ ఈ శుక్రవారం మే 20న విడుదల కానుంది.

## యూఎస్ లో కంటిన్యూ అవుతున్న "సర్కారు వారి పాట" హవా.!

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ ఎంటర్టైనర్ "సర్కారు వారి పాట". భారీ అంచనాల నడుమ వచ్చి ఈ చిత్రం భారీ రెస్పాన్స్ తో రికార్డు స్థాయి వసూళ్ళని కొల్లగొడుతుంది. అయితే ఇదిలా ఉండగా ఈ చిత్రం రిలీజ్ అయ్యాక తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యూఎస్ మార్కెట్ లో కూడా అదిరే వసూళ్లను ఈ చిత్రం రాబడుతూ సూపర్ స్ట్రాంగ్ గా నిలిచింది. మరి లేటెస్ట్ గా అయితే ఈ చిత్రం యూఎస్ బాక్సాఫీస్ దగ్గర 2.1 మిలియన్ డాలర్స్ మార్క్ దగ్గరకి చేరుకొని హవా కొనసాగిస్తోంది. ఇక ఫైనల్ రన్ లో ఎక్కడ ఆగుతుందో చూడాలి. మరి ఈ చిత్రానికి థమన్ సంగీతం అందివ్వగా మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.




## కొత్త రూట్ లో కొరటాల.. ఈసారి నో మెసేజ్ అట?!



ప్రముఖ దర్శకుడు కొరటాల శివ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. రచయితగా సినీ కెరీర్ ను ప్రారంభించిన ఈయన మిర్చి వంటి బ్లాక్ బస్టర్ మూవీతో డైరెక్టర్ గా ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఆ తర్వాత ఈయన తెరకెక్కించిన శ్రీమంతుడు జనతా గ్యారేజ్ భరత్ అనే నేను చిత్రాలు సైతం మంచి విజయం సాధించాయి. కానీ ఇటీవల ఈయన దర్శకత్వంలో వచ్చిన ఆచార్య సినిమా మాత్రం భారీ అంచనాల నడుమ విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా పడింది. ఈ మూవీ అనంతరం కొరటాల యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. యువ సుధ ఆర్ట్స్ ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై పాన్ ఇండియా లెవల్ లో ఈ చిత్రం నిర్మితం కానుంది. మరి కొద్ది రోజుల్లోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది. ఇప్పటి వరకు ఇండియన్ సినీ స్క్రీన్ పై చూడని డిఫరెంట్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ తెరకెక్కబోతోందని ఇప్పటికే కొరటాల స్పష్టం చేశారు. దీంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓ ఇంట్రస్టింగ్ టాక్ మొదలైంది. అదేంటంటే.. కొరటాల ఇప్పటి వరకు మెసేజ్ ఓరియెంట్ సినిమాలనే రూపొందించారు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఖచ్చితంగా ఏదో ఒక మెసేజ్ ఉంటుందని భావిస్తారు. కానీ ఈసారి మాత్రం ఆయన నో మెసేజ్ అంటున్నారట. ఎన్టీఆర్ తో తీయబోయే చిత్రాన్ని మెసేజ్ ఓరియెంటెడ్ కాకుండా మాస్ ఎంటర్టైనర్ గా రూపొందించాలని భావిస్తున్నారట. ఇందులో భాగంగానే భారీ మాస్ ఎలిమెంట్స్ ఎలివేషన్స్ అద్భుతమైన డైలాగ్లతో స్క్రిప్ట్ ను సిద్ధం చేశారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. మరి ఇన్నాళ్లు మెసేజ్ ఓరియెంట్ సినిమాలు చేసిన కొరటాల.. ఇప్పుడు నిజంగానే కొత్త రూట్ లో వెళ్తున్నారా? లేదా? అన్నది తెలియాలంటే మరి కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే. కాగా ఎన్టీఆర్ 30 వర్కింగ్ టైటిల్ తో పట్టాలెక్క బోతున్న ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అలియా భట్ కియారా అద్వానీ పూజా హెగ్డే రష్మిక మంద న్నా జాన్వీ కపూర్ ఇలా పలువురి హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఎవరూ ఫైనల్ కాలేదు.

## రాజశేఖర్ గారి వల్లనే మా ఊళ్లో ఫేమస్ అయ్యాను: సుకుమార్




రాజశేఖర్ హీరోగా చేసిన 'శేఖర్' సినిమా ఈ నెల 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తోంది. జీవిత దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నిన్న రాత్రి ప్రీ రిలీజ్ ఈవెంట్ ను జరుపుకుంది. ఈ వేడుకకి ముఖ్య అతిథిగా వచ్చిన సుకుమార్ మాట్లాడుతూ .. "రాజశేఖర్ గారికి సంబంధించిన ఒక విషయం చెబుతాను. ఆహుతి .. ఆగ్రహం .. అంకుశం .. తలంబ్రాలు వంటి సూపర్ హిట్లతో ఆయన పీక్ లో ఉన్నప్పుడు నేను ఆయనకి వీరాభిమానిని అయిపోయాను. నా ఫ్రెండ్ కృష్ణ ఇప్పుడు ఆర్టిస్ట్ గా సినిమాల్లో చేస్తున్నాడు. అప్పట్లో మా ఊళ్లో ఆయన హీరోలందరినీ ఇమిటేట్ చేసేవాడు. అందరూ ఆయనను మెచ్చుకోవడం చూసి నేను జెలసీ ఫీలయ్యేవాడిని. మొట్టమొదటిసారిగా నేను మా ఊళ్లో రాజశేఖర్ గారిని ఇమిటేట్ చేసి .. ఫేమస్ అయ్యాను. ఇక అందరూ నా చుట్టూ చేరి .. రాజశేఖర్ గారిని ఇమిటేట్ చేయమని అడుగుతూ ఉండేవారు. అలా సినిమాలకి సంబంధించి నేను కూడా ఏదైనా చేయగలను అనే ఒక నమ్మకం నాపై నాకు కలగడానికి కారణం రాజశేఖర్ గారే. ఇది అతిశయోక్తి కానే కాదు. ఇలాంటి ఒక సందర్భం రాలేదు కనుక చెప్పలేకపోయాను. నా సినిమాకి సంబంధించిన లైఫ్ ను ఇంత అద్భుతంగా మార్చిన ఆయనకి థ్యాంక్స్ చెబుతున్నానునేను ఒక విషయం గమనించాను .. మనందరం సినిమా ఫీల్డ్ అనగానే మన పిల్లలను దూరం పెడుతుంటాము. ఇదే ప్రొఫెషన్ లో ఉంటూ .. ఇక్కడే డబ్బులు సంపాదిస్తూ .. ఇక్కడే అన్నీ అనుభవిస్తూ .. మన ఫ్యామిలీని మాత్రం దూరం పెడుతుంటాము. కానీ ఆయన తన ఇద్దరు ఆడపిల్లలను ముందుకు తీసుకుని వచ్చి సినిమాల్లో నిలబెట్టారు చూశారా? అందుకు నేను ఆయనకి హ్యాట్సాఫ్ చెబుతున్నాను. ఈ సినిమా ఫీల్డ్ చాలా పవిత్రమైనదని ఆయన చెప్పకనే చెప్పారు .. తాను ఉన్న సినిమా ఫీల్డ్ ను గౌరవించారు. ఒక డైరెక్టర్ కి ఎంత బాధ ఉంటుందో .. బాధ్యత ఉంటుందో నాకు తెలుసు. అలాంటి బాధ్యతను నిర్వర్తిస్తూ జీవితగారు పడుతున్న టెన్షన్ ను నేను గమనిస్తూనే ఉన్నాను. ఇంతగా తాపత్రయ పడుతూ .. ఇంతటి భారాన్ని మోస్తున్న ఆమెకి దణ్ణాలు. ఈ సినిమా ఆమె కోసం సక్సెస్ కావాలని .. బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. అనూప్ ఎన్ని హిట్స్ ఇచ్చినా ఇలా వినయంతోనే కనిపిస్తుంటాడు. తను మరిన్ని మంచి హిట్స్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ సినిమా చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

## అంతకంతకు యంగ్ లయన్ లా ఆ స్వింగేంటీ!



అమృతం సేవించిన దేవతలు నిత్యయవ్వనులుగా మారారని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. అసలు ఎలాంటి అమృతం తాగకుండానే కొందరు ఇలలో దేవతారూపంతో అలరిస్తుంటారు. ఇంద్రుడు చంద్రుడిలా వెలిగిపోతుంటారు. ఇదే కోవకు చెందుతారు నటసింహ నందమూరి బాలకృష్ణ. ఏజ్ 60 ప్లస్ అనే భ్రమ ఆయనలో లేనే లేదు. ఏజ్ గేజ్ తో పని లేకుండా నిత్యయవ్వనుడిగా ఎంతో యాక్టివ్ గా కనిపిస్తున్నారు. ఇప్పటికీ ఒక టీనేజర్ లా ఎంతో హుషారుగా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. బాలయ్యలోని ఎనర్జీని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తే ఎలా ఉంటుందో అఖండ రిజల్ట్ చెప్పింది. ఆయన ఎనర్జీని అన్నివిధాలా పరిపూర్ణంగా వినియోగించే దర్శకుడిగా బోయపాటికి హ్యాట్రిక్ రికార్డ్ ఉంది. ఇక ఇప్పుడు గోపీచంద్ మలినేని ముందు ఛాలెంజ్ అలానే ఉంది. అందుకే అతడు బాలయ్యను సరికొత్త యాంగిల్ లో తెరపై ప్రెజెంట్ చేసేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ కొత్త సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది. ఇది రియల్ స్టోరీని ఫిక్షనైజ్ చేసి తెరకెక్కిస్తున్న సినిమా అన్న టాక్ కూడా వినిపిస్తోంది. కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఆధ్వర్యంలో కలర్ ఫుల్ సెట్ లో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. 'అఖండ' చిత్రానికి సంగీతం అందించిన ఎస్.ఎస్.థమన్ ఈ చిత్రానికి కూడా బాణీలను అందించారు. అతడు షూటింగ్ స్పాట్ నుండి ఇదిగో ఇలా ఫోటోకి పోజులిచ్చాడు. థమన్ తో పాటు కథానాయకుడు బాలకృష్ణ షేర్వాణిలో ఇస్మార్ట్ గా కనిపిస్తున్నారు. గోపీచంద్ మలినేని- శేఖర్ మాస్టర్ ఈ ఫోటోలో ఉన్నారు. శ్రుతి హాసన్ తొలిసారి నటసింహా సరసన కథానాయికగా కనిపించనున్న ఈ ప్రాజెక్టును మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఓవైపు ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ తో భారీ పాన్ ఇండియా మూవీపై దృష్టి సారించిన మైత్రి సంస్థ తదుపరి బారీ లైనప్ తో దూసుకుపోతోంది. బాలయ్యతో సినిమాని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. కెరీర్ స్వింగ్ జరజర..!బ్యాక్ టు బ్యాక్ మూడు నాలుగు ప్రాజెక్టులు బాలయ్య క్యూలో ఉన్నాయి. ఏప్రిల్ 18 నుంచి గోపిచంద్ మలినేనితో షెడ్యూల్ ప్రారంభించి నాన్ స్టాప్ గా పూర్తి చేస్తున్నారు. ఇది సుదీర్ఘ షెడ్యూల్. ఈ భారీ షెడ్యూల్ లో మెజారిటీ పార్ట్ చిత్రీకరణను పూర్తి చేస్తారు. ముఖ్యంగా బాలయ్య పోర్షన్స్ అన్నీ ఆల్మోస్ట్ పూర్తి చేసేస్తారట. ఆ తర్వాత ఎన్.బి.కే తన తదుపరి చిత్ర దర్శకుడు అనీల్ రావిపూడితో ప్రాజెక్ట్ పై దృష్టి సారిస్తారు. మొత్తానికి రావిపూడితో ప్రాజెక్ట్ కోసం గోపిచంద్ మలినేనికి డెడ్ లైన్ కూడా విధించారట. తదుపరి ఆదిత్య 369 సీక్వెల్ పైనా దృష్టి సారించాల్సి ఉంది. ఎన్.బి.కే నటవారసుడు నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ మూవీ కోసం ఇప్పటి నుంచే బాలయ్య భారీ ప్లానింగ్ తో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ తనకు ఎంతో కీలకమైనది. తనయుడిని స్వీయ దర్శకత్వంలో లాంచ్ చేయాలన్న ఆలోచన కూడా బాలయ్య కు ఉంది. మోక్షజ్ఞ ఎంట్రీ మూవీ గురించి బోలెడంత చర్చ సాగింది. ఆదిత్య 369 సీక్వెల్ లో అతడు నటిస్తాడని బాలయ్య అతిథిగా కనిపిస్తారని.. 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే టైటిల్ ఫిక్స్ చేశారని కూడా ప్రచారమైంది. ఈ మూవీ ఎన్.బి.కే లైఫ్ లోనే స్పెషల్ మూవీ కానుందని సమాచారం.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989